నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 19-2-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 165 పేజీలు: 4 వెల: రూ.1/-

బిల్ గేట్స్‌తో చర్చలో పాల్గొననున్న మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 18: లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ ఇండస్ట్రీస్‌తో జరిగే ఈ యేటి బయోఏషియా సదస్సులో మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్ గేట్స్ పాల్గొననున్నారు. వర్చువల్‌గా జరిగే ఆ సదస్సులో తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కూడా పాల్గొంటారు. ఆ సమావేశంలో లైఫ్ సైన్సెస్ గురించి గేట్స్‌తో మంత్రి కేటీఆర్ చాట్ చేయనున్నారు. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి బయోఏషియా సదస్సు జరగనున్నది. కోవిడ్19 మహమ్మారి వేళ గత రెండేళ్ల అనుభవాలు.. హెల్త్‌కేర్‌లో కొత్త ట్రెండ్స్.. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యవ్యవస్థను ఎలా బలోపేతం చేయాలన్న అంశాలపై బిల్ గేట్స్, కేటీఆర్ మధ్య సంభాషణ జరగనున్నది.

రెండు రోజులు జరిగే ఈవెంట్‌లో జాన్సన్ అండ్ జాన్సన్ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ అలెక్స్ గోర్స్కీ, మెడ్‌ట్రానిక్ సీఈవో జెఫ్ మార్తాలు సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. బయోఏషియా సదస్సులో ప్రభావంతమైన, విజినరీ నేతలు పాల్గొంటారని, ప్రస్తుతం బయో ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న పరిస్థితిపై గేట్స్‌తో ఆసక్తికరమైన చర్చ నిర్వహించనున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. 19వ బయోఏషియా సదస్సులో గేట్స్ పాల్గొనబోవడం సంతోషకరమని బయోఏషియా సీఈవో శక్తి నాగప్పన్ తెలిపారు. 2021 సదస్సు అత్యంత సక్సెస్ సాధించిందని, దాంట్లో 31వేల మంది డెలిగేట్లు పాల్గొన్నట్లు జయేశ్ రంజన్ తెలిపారు.

మేడారం జాతరకు ప్రభుత్వం రూ.75 కోట్లు కేటాయించింది: ఎర్రబెల్లి

ములుగు, ఫిబ్రవరి 18:: తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు తెలంగాణ ప్రభుత్వం 75కోట్ల రూపాయలు కేటాయించిందని పంచాయి తీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. జాతర ఏర్పాట్లు ఘనంగా జరిగాయన్నారు. విజయవంతంగా నిర్వహించ బడుతున్న సమ్మక్క సారలమ్మ జాతర జాతర ప్రారంభమైప్పటినుండి దాదాపు ఒక కోటి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారుని ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత 8 ఎండ్ల కాలంలో 4 దఫాలుగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించడానికి 381 కోట్ల రూపాయలు వ్యయం చేశామని తెలిపారు,

అందులో భాగంగా ఈ సంవత్సరం జాతర నిర్వహణకు 75 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. సమైఖ్య రాష్ట్రంలో వివక్షత వల్ల జాతరలో భక్తుల కోసం కాని తెలంగాణ రాష్ట్ర ఆవర్భావం పిదప ముఖ్య మంత్రి కేసీఆర్ సమ్మక్క సారలమ్మ జాతర సమగ్ర అభివృద్ధికి తీసుకున్న చర్యల వల్ల భక్తుల ఇబ్బందులు పూర్తిగా తీరాయని ఆయన తెలిపారు.జాతరలో భక్తులకు మంచి నీటి సరఫరా, జాతర ప్రాంగణంలో లైటింగ్ నిరంతరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అంతే కాకుండా జాతరలో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక వైద్య ఆరోగ్య శిబిరాలు పెద్ద ఎత్తున వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు.

అమ్మ వారి గద్దెల వద్ద ఏర్పాటు చేసిన క్యూలైన్ ల పటిష్టమైన భద్రతా చర్యల వల్ల త్వరగా భక్తులు దర్శచుంకుంటున్నరని తెలిపారు.జంపన్న వాగు వద్ద భక్తుల సౌకర్యాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని ఆయన అన్నారు. ఒకప్పుడు వరంగల్ నుండి మేడారం జాతరకు రావడానికి 6 నుండీ 10గంటల సమయం పట్టిందని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు విశాలమైన రోడ్డు సౌకర్యం వల్ల పోలీస్ బందోబస్తు వల్ల త్వరితగిన భక్తులు మేడారం జాతరకు వెళ్ళి అమ్మ వార్ల దర్శనం చేసుకొని తిరిగి వస్తున్నారని మంత్రి తెలిపారు.

కేసీఆర్ లాగా ఫిరంగులై గర్జించాలి.. మంత్రి కేటీఆర్ పిలుపు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18:(నేటి నిజం ప్రతినిధి): తెలంగాణకు చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజన్న సిరిసిల్లలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా తోట ఆగయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హాజరై ప్రసంగించారు.

గల్లీ టు ఢిల్లీ మనమే ఉన్నాం అని కేటీఆర్ తెలిపారు. అవులాగాడు, బేకూఫ్‌గాడు మాట్లాడితే బెదరొద్దు. ఏ నాయకుడు చేయని పని కేసీఆర్ చేసి తెలంగాణను అభివృద్ధి చేశారు. కేసీఆర్‌ను ఎవరైనా ఒక మాట అంటే ఊరుకునేది లేదు. జనగామ, ఆర్మూర్‌లో బీజేపీ నాయకులను పొట్టుపొట్టు తన్నారు. హద్దులు దాటితే తప్పకుండా బుద్ధి చెప్తాం అని బీజేపీ నేతలను కేటీఆర్ హెచ్చరించారు.

వన దేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించిన కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18:(నేటి నిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా ఓబుళాపూర్‌లో జరుగుతున్న సమ్మక - సారలమ్మ జాతరను కేటీఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా వన దేవతలకు కేటీఆర్ నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క ? సారలమ్మకు మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.

జాతరకు వచ్చిన భక్తులను కేటీఆర్ ఆప్యాయంగా పలుకరించారు. కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు యువత పోటీ పడ్డారు. మంత్రికి షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు భక్తులు ఆసక్తి చూపారు. కేటీఆర్ కూడా వారితో కలిసిపోయి.. సరదాగా సంభాషించారు. ఓ భక్తురాలు కేటీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని.. దీవించింది. ఈ సందర్భంగా కేటీఆర్ ఆమెతో ముచ్చటించారు.

కోహెడలో ఆసియా ఖండంలో అతిపెద్ద పండ్ల మార్కెట్: మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 18: ప్రస్తుతం గడ్డిఅన్నారంలో ఉన్న పండ్ల మార్కెట్ ను రంగారెడ్డిజిల్లా కోహెడకు తరలించి అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్కెట్ ను నిర్మించనున్నట్టు మార్కెటింగ్ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన అని చెప్పారు.కోహెడలో ఆసియా ఖండంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ గా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కొహెడ మార్కెట్ ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనగా ఆయన చెప్పారు. త్వరలోనేముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు.

రూ.50 లక్షలతో కోహెడ పండ్ల మార్కెట్ కు వంద ఫీట్ల రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, కోహెడ పండ్ల మార్కెట్ నిర్మాణంపై కోహెడలో ఉద్యాన రైతులు, విక్రయదారులతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.అనంతరం, బాటసింగారం తాత్కాలిక పండ్ల మార్కెట్ పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కోహెడ మార్కెట్ నిర్మాణ ఉద్దేశాన్ని అందరూ అర్థం చేసుకోవాలని కోరారు. 178 ఎకరాలలో కోహెడ మార్కెట్ ఏర్పాటు చేస్తామన్నారు. ఢిల్లీ మార్కెట్ కన్నా ఇది చాలా పెద్దదిగా ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు మారాయి, భవిష్యత్ లో మరింత మారతాయి. కాబట్టి అందుకు అనుగుణంగా పంటలు ఉండాలన్నారు. గతంలో కూరగాయలు తక్కువ అన్నం, రొట్టెలు ఎక్కువ తింటే, ఇప్పుడు కూరలు, పండ్లు ఎక్కువ తింటున్నారని మంత్రి పేర్కొన్నారు. మానవుల వినియోగ అవసరాలకు అనుగుణంగా ఉద్యాన పంటల సాగు పెరుగుతున్నదని చెప్పారు. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ప్రస్తుత గడ్డిఅన్నారం మార్కెట్ సౌకర్యంగా లేదు. అందుకే ఈ మార్కెట్ ను తరలించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఉత్పత్తులకు అనుగుణంగా రాష్ట్రంలో ఆహారశుద్ధి పరిశ్రమలను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ఉద్యాన పంటల సాగుకు అనుగుణంగా తెలంగాణ వాతావరణ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి, ఔటర్ రింగ్ రోడ్ కు, రాబోయే రీజినల్ రింగ్ రోడ్ కు సమీపంలో ఉండడం కోహెడ మార్కెట్ కు జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ను పెంచుతున్నదని అన్నారు. ప్రణాళికాబద్ధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడ మార్కెట్ రూపుదిద్దేందుకు లే అవుట్ సిద్ధమవుతున్నదని తెలిపారు. అప్పటి వరకు క్రయ, విక్రయాలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు బాటసింగారంలో తాత్కాలికంగా పండ్ల మార్కెట్ ను ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు.తెలంగాణ గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో కోహెడలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ములుగు, ఫిబ్రవరి 18: మేడారం సమ్మక్క సారలమ్మల దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం మేడారం జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో గిరిజన జాతరగా ప్రసిద్ధి పొందిన ఈ జాతరకు అన్నివర్గాల ప్రజలు హాజరై భక్తి శ్రద్ధలతో అమ్మవార్లను కొలుస్తున్నారని అన్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లులుగా సమ్మక్క సారలమ్మలు ప్రసిద్ధి పొందారని అన్నారు.

మేడారం మహా జాతరలో ప్రజలతో కలిసిపోయిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, ఫిబ్రవరి 18:: మేడారం మహా జాతర ఏర్పాట్లను తనిఖీ చేస్తూనే, వచ్చే భక్తులతో కలిసి పోయి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను పరిశీలిస్తూ మంత్రి ఎర్రబెల్లి హడావిడి చేశారు. వీ ఐ పీ లు, వి. వీ ఐ పీ లు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కూడా ఎదుర్కొని వాళ్లకు దర్శనం కలిపిస్తూ, అధికారులతో కలిసి సమన్వయ పరుస్తున్నారు.

కమాండ్ కంట్రోల్ రూం నుంచి మేడారం జాతర జరిగే తీరును పరిశీలిస్తూ, అధికారులకు తగు ఆదేశాలు ఇస్తూ, మైకులో భక్తులతో మాట్లాడి పలు సూచనలు చేస్తున్నారు.

మేడారం మహా జాతర నిర్వహణ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మంత్రి కీలక పాత్ర పోషిస్తున్నారు.

ముందుగా సీఎం కెసిఆర్ మేడారం రానున్ననేపథ్యంలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ తో కలిసి హెలిప్యాడ్ ను పరిశీలించారు. ఆ తర్వాత గద్దెల వద్దకు చేరుకుని అక్కడ పరిస్థితులను సమీక్షించారు.

మైకు లో మాట్లాడుతూ భక్తి ప్రపత్తులతో అమ్మవారిని కొలుచుకే భక్తులు క్యూ పద్ధతిని పాటిస్తూ, తోపులాట లేకుండా, బంగారం, కొబ్బరికాయలు విసిరి వేయకుండా జాగ్రత్త వహించాలని భక్తులకు సూచనలు చేశారు. అక్కడి పోలీసు అధికారులతో మాట్లాడి భక్తులకు ఇబ్బందులు కలగకుండా గద్దెల ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.సీఎం బస ఏర్పాట్లను పరిశీలిస్తూ..సీఎం కెసిఆర్ కొద్దిసేపు ఉండే, భోజనం చేసే ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. అక్కడ ఏర్పాట్లు చేస్తున్న అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే, కమాండ్ కంట్రోల్ రూం ను పరిశీలించారు. అక్కడి నుంచి మేడారం జాతర సీసీ కెమెరాల తో మొత్తం జాతర చుట్టు ముట్టు ప్రాంతాలను పరిశీలించారు.క్యూ లైన్లలోకి వెళ్లి భక్తులను పలకరిస్తూ...ఆతర్వాత క్యూ లైన్లలో కి వెళ్లి భక్తులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి ఎదురు పడగానే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రేణుక సింగ్ కు ఎర్రబెల్లి ని పరిచయం చేస్తూ, తెలంగాణలో గట్టి మంత్రి అంటూ చేతులతో గట్టి అనే అర్థం స్ఫురించేలా ఊపుతూ ప్రశంసించారు.

అతిథులను ఆహ్వానిస్తూ..సమస్యలను పరిష్కరిస్తూ బిజీ బిజీగా మంత్రి అల్లోల

ములుగు, ఫిబ్రవరి 18: : మేడారం జాతరలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వరుసగా మూడో రోజు బిజీ బీజీగా గడిపారు. సామన్య భక్తులతో పాటు వీఐపీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుంగా అన్నీ తానై ఏర్పాట్లను చూస్తున్నారు.సమ్మక్క- సారలమ్మను దర్శించుకునేందుకు వచ్చే అతిథులకు మంత్రి సాదరంగా స్వాగతం పలుకుతున్నారు.

శుక్రవారం మేడారం జాతరకు వచ్చిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర గిరిజన శాఖ మంత్రి రేణుక సింగ్, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు సాదరంగా ఆహ్వానం పలికారు. అలాగే జాతరంతా కలియతిరుగుతూ..ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు.

అమ్మవార్ల దర్శనానికి రెండు గంటలు..!

ములుగు, ఫిబ్రవరి 18::: అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర వైభవంగా ప్రారంభమైంది. సమ్మక్క- సారలమ్మ ఆశీర్వాదాల కోసం మేడారానికి భక్తులు క్యూ కడుతున్నారు. జాతర పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవార్లకు నిలువెత్తు బెల్లాన్ని (బంగారం) కానుకగా సమర్పిస్తున్నారు. ఉదయం నుంచే గుడిసెలు ఏర్పాటు చేసి ముంగిళ్ల వద్ద రంగవల్లులతో అందంగా అలంకరించారు.అమ్మవార్లకు బెల్లం చీరెసారెలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. వనదేవతలను దర్శించుకొని తన్మయత్వానికి లోనవుతున్నారు. మంగళవారం రాత్రి వరకు మోస్తరుగా ఉన్న రద్దీ.. శుక్రవారం ఉదయం నుంచి పెద్దఎత్తున పెరిగింది.

దీంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. జంపన్న వాగులో స్నానాలు ఆచరించిన అనంతరం అమ్మవార్ల దర్శనానికి వస్తున్నారు. దర్శనానికి రెండు గంటల సమయం పడుతోందని భక్తులు చెబుతున్నారు.

వాళ్లకు కుటుంబాలు ఉంటేగా కష్టాలు తెలియడానికి: అఖిలేష్

జలౌన్, ఫిబ్రవరి 18:: ఆనువంశిక నాయకులంటూ తమపై బీజేపీ చేస్తున్న విమర్శలకు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. కుటుంబాలే లేని వాళ్లకు కుటుంబ కష్టాలు ఎలా తెలుస్తాయని నిలదీశారు. కుటుంబాలు ఉన్న వాళ్లకే ఆ కుటుంబ కష్టాలు తెలుస్తాయని, అసలు కుటుంబమంటూ ఏదీ లేని వాళ్లకు కుటుంబ సభ్యుల కష్టనష్టాల గురించి ఏమి అర్థమవుతుందని బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు. యూపీలోని జలౌన్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల సభలో అఖిలేష్ మాట్లాడుతూ, తాను ఆనవంశిక నేతనని బీజేపీ నేతలు చెబుతున్నారని, ఆ నేతలకు ఫ్యామిలీలు లేకపోవడం వల్లే కుటుంబ కష్టాలు తెలియవని అన్నారు. ఫ్యామిలీలో ఉంటున్న వారికే ధరలెలా చుక్కెలనంటుతున్నాయో తెలుస్తుందని, యువత ఉద్యోగాలు లేక ఎలా విలవిల్లాడుతున్నారో తెలుస్తుందని అన్నారు.

ఇవి కూడా చదవండి ఎఎజీణవ అజీజూబితినీనిములాయం తమ్ముడిని చూసి దు:ఖమొచ్చింది: యోగి ఆదిత్యనాథ్పేంద్రంపై అఖిలేష్ విరుచుకుపడుతూ, పెద్దనోట్ల రద్దు తర్వాత బ్యాంకుల్లో ప్రజలు జమ చేసిన సొమ్మును పారిశ్రామికవేత్తలు ఎత్తుకుపోయారని, ఆ తర్వాత దేశాన్ని విడిచిపోయారని అన్నారు. కొద్ది రోజుల క్రితమే ఒక పారిశ్రామిక వేత్త 28 బ్యాంకుల నుంచి రూ.22,000 కోట్ల తీసుకుని పారిపోయారని తెలిపారు. ఇలా పారిపోయిన ఘటన ఇదే మొదటిది కూడా కాదని, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్ద పారిశ్రామికవేత్తలు డబ్బులు దోచుకుని పరారయ్యారని అన్నారు.నాలుగే దశ నాటికి 200 సీట్లు గెలుస్తాం...

ఉత్తరప్రదేశ్‌లో మొదటి రెండు విడతల పోలింగ్ పూర్తయ్యే సరికి తమ పార్టీ సెంచరీ (100 సీట్లు) చేసిందని, నాలుగో దశ పూర్తయ్యే సరికి 200 సీట్లు గెలుచుకోవడం ఖాయమని అఖిలేష్ ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈనెల 20న జరిగే మూడో దశ పోలింగ్‌లో జలౌన్ నియోజకవర్గం కూడా ఉంది. మొదటి రెండు దశల్లో 113 సీట్లకు పోలింగ్ జరుగగా, మూడో దశలో 56 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగనుంది. ఏడు విడతల్లో పోలింగ్ పూర్తవుతుంది.

గిరిజన యూనివర్సిటీకి 45 కోట్లు కేటాయించాం -కిషన్‌రెడ్డి

ములుగు, ఫిబ్రవరి 18: : గిరిజన సంస్కృతిని ప్రతిబింబించే పండగ మేడారం జాతర జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నేడు సమ్మక్క జాతరకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి నుంచి దేశాన్ని కాపాడాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. గిరిజన యూనివర్సిటీకి 45 కోట్లు కేటాయించామన్నారు. ట్రైబల్ సర్క్యూట్ పేరుతో ములుగు జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో పేల్చడానికే తయారు చేశారు : ఢిల్లీ పోలీస్ కమిషనర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:ఢిల్లీలోని సీమాపూరిలో ఓ అనుమానాస్పద బ్యాగ్ కలకలం రేపిన విషయం తెలిసిందే. ఆ బ్యాగులో భారీగా ఐఈడీ బాంబులు ఉన్నట్లు పోలీసులు గుర్తించిన విషయం కూడా తెలిసిందే. ఈ ఘటనపై ఢిల్లీ పోలీస్ కమిషనర్ రాకేశ్ ఆస్థానా స్పందించారు. ఢిల్లీలో రద్దీగా ఉన్న ప్రాంతాల్లో పేల్చడానికే వీటిని తయారు చేశారని ఆయన తెలిపారు. అయితే స్థానికంగా ఎంతో మద్దతు ఉంటే తప్ప ఇలాంటి పేలుళ్లకు వ్యూహ రచన చేయడం సాధ్యం కాదని అన్నారు.ఈ ఘటనపై స్పెషల్ టీం తో పాటు ఇతర పోలీసు బృందాలు కూడా దర్యాప్తు చేస్తున్నాయని వెల్లడించారు. అలాగే మరిన్ని ఇళ్లను సోదించే పనిలో ఉన్నామని, ఇలాంటి వాటిని అడ్డుకోవడానికి సాయశక్తులా పనిచేస్తున్నామని అన్నారు.

సీఎం కేసీఆర్ సహకారంతోనే సమతామూర్తి వేడుకలు - చిన్నజీయర్ స్వామి

హైదరాబాద్, ఫిబ్రవరి 18:చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో విశ్వ సమతామూర్తి శ్రీరామానుజాచార్యుల సమస్రాబ్ది వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సీఎం కేసీఆర్ హాజరుకాలేదు..అయితే ఈ కార్యక్రమానికి తాను ప్రథమ సేవకుడినని కేసీఆర్ తెలిపారని, ఆయన రాకపోవడానికి అనారోగ్యం లేదా పనుల ఒత్తిడి కారణం అయ్యుంటుందని భావిస్తున్నామన్నారు చిన్న జీయర్ స్వామి. రేపు నిర్వహిస్తున్న శాంతి కల్యాణానికి కూడా సీఎం కేసీఆర్ ను ఆహ్వానించామని చిన్నజీయర్ స్వామి తెలిపారు. స్వపక్షం, ప్రతిపక్షం అనేవి రాజకీయాల్లోనే ఉంటాయని, తమకు అందరూ సమానమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ సమతామూర్తిని సందర్శించాలనేది తమ ఆకాంక్ష అని చెప్పారు. సహస్రాబ్ది వేడుకల రెండో రోజున మాత్రం కేసీఆర్ ముచ్చింతల్ ఆశ్రమానికి వచ్చి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అంతకుమించి ఆయన ప్రత్యేకంగా సమతామూర్తిని దర్శించుకోలేదు. అయితే, కేసీఆర్ కు, చిన్నజీయర్ స్వామికి మధ్య విభేదాలు తలెత్తాయన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో చిన్నజీయర్ స్వామి పైవిధంగా స్పందించారు. కేసీఆర్ తో తనకెందుకు విభేదాలు ఉంటాయని ప్రశ్నించారు.

గౌ॥ శ్రీ సి.హెచ్.విద్యాసాగర్‌రావు గారి నేతృత్వంలో

అక్షరయాన్

సారధ్యంలో

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథి:
గౌ॥ శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు గారు
పూర్వ గవర్నర్, మహారాష్ట్ర

అధ్యక్షులు:
డా. తంగెడ కిషన్ రావు గారు
ఉపాధ్యక్షులు, పాట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

విశిష్ట అతిథి:
శ్రీ వి.వి లక్ష్మినారాయణ గారు, ఐ.పి.ఎస్.(ర)

పంపకవి పురస్కార గ్రహీత:
శ్రీ కె. శ్రీనివాస్ గారు
సంపాదకులు, ఆంధ్రజ్యోతి

వేదిక: టూరిజం ప్లాజా హోటల్, బేగంపేట్, హైదరాబాద్

తేది: 21 ఫిబ్రవరి 2022 ఉదయం 10.30 ని.



యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా తాజ్‌మహల్

(18 – 27 ఫిబ్రవరి 'ఆగ్రా తాజ్ మహోత్సవ్' వేడుకల శుభ సందర్భంగా)

అతి పురాతన మానవ నాగరికత, అద్వితీయ వారసత్వం, అఖండ చారిత్రాత్మక ఘనత, అమోఘమైన శిల్పకళా నైపుణ్యం లాంటి ప్రఖ్యాత పునాదులపై వెలసిన భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన సుందర కట్టడాలలో ఒకటైన, యమున నది ఒడ్డున నిర్మితమైన ఆగ్రా తాజ్‌మహల్ గూర్చి తెలియని భారతీయుడు ఉండడంటే అతిశయోక్తి కాదు. అసాధారణ హస్తకళలకు నిదర్శనం, అద్వితీయ వారసత్వ సంపదకు నెలవు, సాంస్కృతిక వైవిధ్యం కలిగిన అద్భుత కళాఖండంగా యూపీ, ఆగ్రా నగరానికి ఖ్యాతిని తెచ్చిన తాజ్‌మహల్ కట్టడం నిలుస్తుంది. ప్రపంచంలోని ఏడు అద్భుతాలలో ఒకటిగా విశ్వవ్యాప్తమైన తాజ్‌మహల్ కళాఖండం 'అద్వితీయ ప్రేమ చిహ్నం'గా మానవాళి మనసులను గెలుచుకుంది. పున్నమి చంద్రుడి వెలుగులలో పాలరాతి తాజ్‌మహల్ కట్టడాన్ని చూడగలగడం ఓ అపూర్వ అనిర్వచనీయ అరుదైన అనుభవం. దేశ కళా సంపద, హస్తకళా నైపుణ్యం, సాంస్కృతికి వారసత్వం, శాస్త్రీయ నృత్యాలు, భారతీయ సంగీత రుచులు, నోరూరించే భారతీయ వంటకాలను మరో సారి పర్యాటకులకు పరిచయం చేయడానికి ప్రతి ఏట ఫిబ్రవరి 18 – 27 వరకు 'ఆగ్రా తాజ్ మహోత్సవ్' వేడుకలను తాజ్ పశ్చిమ గేటు సమీపాన శిల్పాగ్రామ్ వద్ద ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

ఆగ్రా నగర సమీపాన యమున నది ఒడ్డున 1632లో మె?ఘల్ మహరాజు షా జహాన్ (1628–58) తన మరణించిన భార్య ముంతాజ్ మహల్ ప్రేమకు గుర్తుగా 42– ఎకరాల ప్రాంగణంలో 20,000లకు పైగా శ్రామికులు, 1,000 ఏనుగుల సహాయంతో పాలరాతి తాజ్‌మహల్ కట్టడాన్ని దాదాపు రెండు దశాబ్దాల పాటు నిర్మించడం ప్రారంభించారు. ఈ ప్రాంగణంలో మసీదు, అతిథి గృహం, ముంతాజ్ మరియు షాజహాన్‌ల సమాధులు కూడా ఉన్నాయి. వాస్తుశిల్పి ఉస్తాద్ అహమ్మద్ లహరీ నేతృత్వంలో రు? 32 మిలియన్ల ఖర్చుతో (నేటి విలువ రూ? 70 బిలియన్లు) మె?ఘల్ ఇండో–ఇస్లామిక్–పార్సీ వాస్తు శిల్పకళాకంపదతో (పియెట్రా డ్యూరా) దాదాపు 20 ఏండ్ల శ్రమతో తాజ్ మహల్ కళాఖండం నిర్మింపబడింది. 1983లో యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా కూడా గుర్తింపు పొందిన తాజ్ మహల్ అద్భుత కట్టడం భారతీయ శిల్పకళాసంపదకు నిదర్శనంగా నిలుస్తున్నది.

తాజ్‌మహల్ కట్టడంలో మధ్యన 240 అడుగుల (73 మీటర్లు) ఎత్తైన గోపురానికి(డోమ్) నాలుగు వైపుల 108 అడుగుల ఎత్తైన నాలుగు చిన్న గోపురాలు (డోమ్‌లు) అందంగా అమర్చబడి ఉంటాయి. తాజ్‌మహల్ కట్టడంలో అత్యద్భుత మార్బుల్ పిలిగ్రీ కళ చూపరులను కట్టిపడేస్తుంది. ఈ కేంద్ర కట్టడానికి నాలుగు చతురరస్ర మూలలలో అతి సుందరమైన నాలుగు గోపురాలు (మినార్లు) ఉన్నాయి. తాజ్ మహల్ ప్రాంగణంలో సుందర పూల తోటలు, నీటి నిల్వ నిర్మాణాలు, నడక మార్గాలు, ఫౌంటేన్లు, అలంకార అందం ఇనుమడింపజేసే చెట్లు లాంటివి ప్రాంగణ అందాల విందును ఆరబోస్తున్నాయి చేస్తాయి. తాజ్‌మహల్ పాలరాతి కట్టడంపైన ఖురాన్ బోధనలు లిఖించబడి ఉన్నాయి. పారిశ్రామిక, వాహన ఉద్గారాల కారణంగా గాలికాలుష్యం ఏర్పడి పాలరాతి తాజ్ మహల్ తళతళలను మసకబార్చడం విచారకరం. ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన ఇలాంటి తాజ్‌మహల్ సుందర కట్టడాన్ని కాపాడుకొనుటలో మనందరి బాధ్యత ఉన్నది. ప్రపంచ పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తున్న తాజ్ మహల్‌ను భారతీయ వారసత్వ సంపదగా మన గుండెలలో నిలుపుకొని గర్వపడదాం. అవకాశం ఉన్నట్లైతే ఆగ్రాకు వెళ్ళి తాజ్‌మహల్ అందాలను అనుభవిస్తూ, తాజ్ మహోత్సవ్ వేడుకలను ఆస్వాదిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

విజయ గాథ వ్యాపారవేత్తలుగా మారేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న పీఎంఈజీపీ పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:పీఎంఈజీపీ (ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం) పథకం సర్దీప్ సింగ్ విజయవంతమైన వ్యాపారవేత్తగా మారడానికి సహాయపడింది. తన విజయం గురించి గర్వంగా నర్దీప్ సింగ్ మాట్లాడుతూ.. "నేను ఉద్యోగం కోసం చాలా కష్టపడ్డాను కానీ విజయం సాధించలేకపోయాను. విసిగిపోయి, నేను జమ్మూ మరియు కాశ్మీర్ ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డు, ఉధంపూర్ శాఖను సంప్రదించాను, అందులో జిల్లా అధికారి నాకు పీఎంఈజీపీ స్కీమ్ గురించి వివరించారు. నన్ను ఒప్పించి, నాలోని వ్యవస్థాపకుడిని ఉత్తేజపరిచారు. నేను హైడ్రాలిక్ ఎక్విప్‌మెంట్ యూనిట్ తయారీకి రూ. 24.96 లక్షల రుణ సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నాను. ఈ కేసును చివరికి డీఎల్‌టీఎఫ్‌సీ (జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ) ఆమోదించింది. జీవితంలో అపజయాలు ఎదురైనప్పటికీ, నా మనస్సాక్షితో నేనెప్పుడూ రాజీపడలేదు. నేను రిస్క్ తీసుకున్నాను. చివరికి అది ఫలించింది. ఈ రోజు, నేను నా స్వంత సరిహద్దులను నిరంతరం ముందుకు తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తున్నాను." ప్రస్తుతం నర్దీప్ సింగ్ స్థానికంగా 25 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ 2008–09 నుండి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంను (పీఎంఈజీపీ) ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ (కేవీఐసీ) జాతీయ స్థాయిలో నోడల్ ఏజెన్సీగా నిర్వహిసస్తోంది. దేశంలో వ్యవసాయేతర రంగాలలో సూక్ష్మ–సంస్థలను స్థాపించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

ఇస్కాన్ అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధునిక కిచెన్ ప్రారంభించిన సీఎం జగన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:రెండు గంటల్లో 50వేలమందికి భోజనం అందించేలా ఇస్కాన్ అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధునిక కిచెన్ ని ఏర్పాటు చేసింది. ఈ కిచెన్ ని సీఎం జగన్ ప్రారంభించారు. కాగా గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరు వద్ద రూ.20 కోట్లతో ఈ కిచెన్ ను ఏర్పాటు చేశారు. 'జగనన్న గోరుముద్ద' పథకానికి అక్షయపాత్ర ఫౌండేషన్ భోజనాన్ని అందించనుంది. కిచెన్ ప్రారంభోత్సవంలో భాగంగా విద్యార్థులకు సీఎం జగన్ స్వయంగా భోజనాలు వడ్డించారు. ఆ తర్వాత ఆయన కూడా భోజనాన్ని రుచి చూశారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంటలను సిద్ధం చేస్తున్నామని ఫౌండేషన్ ప్రతినిధులు వివరించారు. సీఎం అక్కడినుండబి కొలనుకొండ వెళ్లి.. ఇస్కాన్ నిర్మిస్తున్న గోకుల క్షేత్రానికి భూమి పూజ చేశారు. రూ.70 కోట్లతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. రాధాకృష్ణులు, వెంకటేశ్వరస్వామి ఆలయాలను అందులో నిర్మిస్తున్నారు. వాటితో పాటు ధ్యాన మందిరాలు, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

సినీ పరిశ్రమలోని వివాదాలపై మోహన్ బాబు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18:సీనియర్ నటుడు మోహన్‌బాబు సినీ పరిశ్రమలోని వివాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్ర పరిశ్రమ మొత్తం ఒకటే కుటుంబం అంటూనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ.. ఎవరి గోతులు వాళ్లే తీసుకుంటున్నారని మోహన్‌బాబు విమర్శించారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సన్ ఆఫ్ ఇండియా' విడుదలైంది. ఆ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఛానల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో సినీ పరిశ్రమలో చోటుచేసుకున్న వివాదాలపై మోహన్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఏపీ ముఖ్యమంత్రితో భేటీకి తనకు కూడా ఆహ్వానం ఉందని.. కానీ కావాలనే కొందరు తనని దూరం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట రాజకీయాల మాదిరిగానే పరిశ్రమలోనూ రాజకీయాలు జరుగుతున్నాయి. ఎవరికి వారే గ్రేట్ అనుకుంటున్నారు. తన దృష్టిలో ఎవరూ గొప్ప కాదన్నారు. మనం చేసే పనులన్నింటినీ పైన భగవంతుడు చూస్తున్నాడని చెప్పారు.

ఇక,సినిమా టికెట్ ధరల విషయంపై ఏపీ ప్రభుత్వంతో మాట్లాడటానికి అందరం కలిసి వెళ్దామని రెండు నెలల క్రితం బహిరంగ లేఖ విడుదల చేశాను. కానీ దాని గురించి ఎవరూ మాట్లాడటం లేదన్నారు. నటీనటులు బిజీగా ఉన్నప్పటికీ సమయం తీసుకుని చర్చించడానికి రావాలని, కానీ ఎవరూ స్పందించలేదన్నారు. నేనే గొప్ప అనే అహంకారం వల్లే అందరం కలవలేకపోతున్నామన్నారు. కానీ, గతంలో అలా ఉండేది కాదు.. అన్ని చిత్రపరిశ్రమలకు చెందిన స్టార్ హీరోలు, ఇతర నటీనటులందరం కలిసి ఒకే చోట కూర్చొని ఎన్నో విషయాలపై మాట్లాడుకునేవాళ్లం అని గుర్తు చేశారు. ఇటీవల సినిమా టికెట్ ధరల విషయంపై పలువురు సినీ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రితో చర్చించడానికి వెళ్లారు. సీఎంవో నుంచి తనకు కూడా ఆహ్వానం ఉందన్నారు. కానీ ఆ విషయాన్ని కొందరు నాకు చెప్పలేదని మోహన్ బాబు మండిపడ్డారు.

నాగర్‌కర్నూల్‌లో అదుపుతప్పి బోల్తాపడ్డ కారు..ముగ్గురు దుర్మరణం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 18:: కల్వకుర్తి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకువచ్చిన కారు అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామంలో స్నేహితుడి వివాహానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతులు పి.ఎ.పల్లికి చెందిన కిరణ్మయి (22), శిరీష (20), అరవింద్ (23)గా పోలీసులు గుర్తించారు.

పవిత్రమైన మేడారం జాతర మొదటి రోజున భారీగా తరలి వచ్చిన యాత్రికులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18:తెలంగాణ కోయ తెగ వారు 'మేడారం గద్దె' పైకి సారలమ్మ ను తీసుకు రావడంతో 2022 ఫిబ్రవరి 16న మంగళకరమైన , భక్తజనం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ద్వైవార్షిక "మేడారం జాతర" మొదటి రోజు వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

కుంభ మేళా తరువాత భారత దేశంలో రెండవ అతిపెద్ద ఉత్సవం తెలంగాణాలో నాలుగు రోజుల పాటు జరిగే మేడారం గిరిజన జాతర. ఇది ఆసియా లోనే అతి పెద్ద గిరిజన జాతర. ఈ జాతర లో ప్రధానంగా వన దేవతలు సమ్మక్క , సారలమ్మ లను పూజించి మొక్కులు తీర్చుకుంటారు. రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరి నెల మాఘ మాసం లో పౌర్ణమి రోజున ఈ జాతర ను నిర్వహిస్తారు. సారలమ్మ సమ్మక్క కుమార్తె. ఆమె విగ్రహాన్ని, ఆచార ప్రకారం, మేడారం సమీపంలోని కన్నెపల్లి అనే చిన్న గ్రామంలో ఒక ఆలయంలో ప్రతిష్టించారు.

తొలి రోజు తెల్లవారు జామున పూజారులు (అర్చకులు) పవిత్ర పూజలు చేశారు. (సాంప్రదాయ కోయ పూజారులు (కాకా వడ్డెలు) మొదటి రోజు కన్నెపల్లి నుండి సారలమ్మ దేవత చిహ్నాలు (అదెరాలు / పవిత్ర కుండలు బండారు / పసుపు , కుంకుమ పొడి మిశ్రమం) లను వారి సాంప్రదాయ సంగీత వాద్యాల (డోలి / స్థూపాకార డ్రమ్, అక్కుం / ఇత్తడి ఊదడం వాయిద్యం, తూత కొమ్ము / బైసన్–కొమ్ము వాయిద్యం, తాళాలు మొదలైనవి) మధ్య, పిల్లల కోసం వరం కోరుకునే యాత్రికుల భారీ ఊరేగింపులు / సాష్టాంగ నమస్కారాలతో నృత్యాలతో .తీసుకువచ్చి మేడారంలోని ఆమె గద్దె (వేదిక) మీద ఉంచారు.

అదేవిధంగా, అదే రోజు సాయంత్రం సమ్మక్క భర్త పగిడిద్ద రాజు – జెండా, అడెరాలు బండారు – లను మహబూబ్ బాద్ జిల్లా కొత్తగూడ మండలం పునుగొండల గ్రామం నుండి పెంకా వడ్డెలు మేడారం తీసుకు వచ్చారు. అదేవిధంగా, సమ్మక్క బావ గోవిందరాజు , సోదరి నాగులమ్మల చిహ్నాల ను దుబ్బగట్ట వడ్డెలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏటూరు నాగారం మండలం కొండయి నుండి మేడారం తీసుకు వచ్చారు.

వివిధ గ్రామాలకు చెందిన , వివిధ షెడ్యూల్డ్ తెగలకు చెందిన అనేక మంది యాత్రికులు, కోట్లాది మంది భక్తులు ఈ జాతరలో ఆనందోత్సాహాలతో పాల్గొనేందుకు ములుగు జిల్లా లో ఉన్న మేడారం ను సందర్శిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో కోయలు ఈ జాతరను ద్వైవార్షికంగా జరుపుకుంటున్నారు.

కన్నెపల్లి గ్రామస్తులు 'హారతి' నిర్వహించి సారలమ్మ కు ఘన వీడ్కోలు పలికారు. అనంతరం సారలమ్మ విగ్రహాన్ని 'జంపన్న వాగు' (జంపన్న పేరుతో చిన్న కాలువ) ద్వారా మేడారం గద్దె కు తీసుకు వచ్చారు. 'గద్దె' వద్దకు చేరుకున్న తరువాత సారలమ్మ ను ప్రత్యేక పూజలు , ఇతర ఆచారాలతో పూజించారు. మూడు మిలియన్లకు పైగా భక్తులు సారలమ్మను సందర్శించి, జాతర లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ ఉత్సవానికి సంబంధించిన కార్యక్రమాలకు, మద్దతు ఇస్తోంది. ప్రచారం కల్పిస్తోంది. తెలంగాణ షెడ్యూల్డ్ తెగల యొక్క వివిధ చమత్కారకోణాలను సంరక్షించడం మరియు ప్రోత్సహించడం.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలంగాణ గిరిజనుల వివిధ సంప్రదాయ రీతులను సంరక్షించడం తో పాటు మేడారం జాతర కార్యక్రమాలకు పూర్తి మద్దతు, ప్రచారం కల్పిస్తోంది. ఈ జాతర గిరిజన సంస్కృతులు, పండుగలు ,వారసత్వంపై అవగాహన కల్పించడంతోపాటు సందర్శకులు ,తెలంగాణ గిరిజన సంఘాల మధ్య సామరస్యపూర్వకవైన బంధాన్ని కొనసాగించడం లక్ష్యంగా పెట్టుకుంది.

గోవిందానంద సరస్వతి వ్యాఖ్యలను ఖండించిన పెద్ద, చిన్న జీయర్లుస

తిరుమల, ఫిబ్రవరి 18: గోవిందానంద సరస్వతి వ్యాఖ్యలను పెద్ద జీయర్, చిన్న జీయర్ ఖండించారు. కర్ణాటకలోని కిష్కిందే హనుమంతుడి జన్మస్థలమని తాము చెప్పినట్లు.. గోవిందానంద సరస్వతి దుష్ప్రచారం చేస్తున్నారని తప్పుబట్టారు. గోవిందానంద దుష్ప్రచారాలను భక్తులు నమ్మొద్దని సూచించారు. హనుమంతుడి జన్మస్థలం అంజనాద్రేనని పెద్ద, చిన్న జీయర్లు స్పష్టం చేశారు.

టెలీ సంప్రదింపుల సేవల పరిస్థితిని రాష్ట్రాలతో సమీక్షించిన కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాల వినియోగ పరిస్థితిని సమీక్షించటానికి కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదరసు శ్రీ రాజేశ్ భూషణ్ ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో సమీక్షించారు. టెలీ సంప్రదింపులు, ఈసీఆర్పీ–2, ప్రధానమంత్రి ఆత్మనిర్భర స్వస్థ భారత్ యోజన కింద భౌతిక, ఆర్థిక పురోగతిని కూడా అడిగి తెలుసుకున్నారు.

దేశవ్యాప్తంగా ప్రజారోగ్య సౌకర్యాలను విస్తరించటానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ప్రస్తుతమ్ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాల పరిస్థితిమీద, వాటి నిర్వహణ తీరుతెన్నులు, వాడకంలోకి తీసుకురావటం మీద ఈ సమీక్ష సాగింది. ఈ కేంద్రాలలో టెలీ సంప్రదింపులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావటం గురించి, ఈసీఆర్పీ–2 పాకేజ్ కింద ప్రాజెక్టుల అమలు గురించి ఆయన మాట్లాడారు.

ఆయుష్మాన్ భారత్ లో భాగంగా సమగ్ర ప్రాథమిక ఆరోగ్య రక్షణ కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం చేసి ఆరోగ్య, వెల్ నెస్ కేంద్రాలుగా మార్చుతున్నట్టు కేంద్ర ఆరోగ్య కార్యదర్శి తెలియజేశారు. వ్యాధుల నిరోధం, నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణలో, వృద్ధుల ఆరోగ్య రక్షణ, అంటువ్యాధుల నియంత్రణ, చెవి ముక్కు గొంతు వైద్యం, ప్రాథమిక ఆరోగ్య రక్షణలో ఈ కేంద్రాలు చాలా కీలకమన్నారు. మధ్య స్థాయి ఆరోగ్య అధికారులు, ఆరోగ్య రక్షణ సిబ్బంది, ప్రాథమిక వైద్య కేంద్రాలలో అధికారులు లాంటి వారిని సుశిక్షితులైనవారిని నియమించటానికి చర్యలు తీసుకుంటున్నారు. ఆయా ఆరోగ్య కేంద్రాలలో వీరు సమర్థవంతంగా సేవలందించగలుగుతారు. అదే విధంగా టెలీ సంప్రదింపుల అమలులో కూడా వారు తగిన పాత్ర పోషించగలుగుతారు.

రాష్ట్రాలు మొత్తం లక్షా పదివేల ఆరోగ్య కేంద్రాలను 2022 మార్చి 31 లోగా వాడకంలోకి తీసుకురావటం మీద ప్రధానంగా దృష్టిసారించాలి. ఇందుకోసం ఒక వ్యూహాన్ని రూపొందించుకోవాలని కూడా సూచించారు. దీనివలన ఈ ఆరోగ్య కేంద్రాలు పూర్తి స్థాయిలో పనిచేయటానికి అవసరమైన పరికరాలు, ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. ఉచిత మందుల పంపిణీకి, ఉచిత రోగనిర్ధారణకు, యోగా సహా ఆరోగ్య పాకేజీలకు దీనివలన వీలు కలుగుతుందన్నారు.

ఈస్సీఆర్పీ–2 కింద విడుదల చేసిన నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని రాష్ట్రాలకు సూచించారు. దీనివలన ఆరోగ్య రంగ మౌలికసదుపాయాలు దేశవ్యాప్తంగా బలోపేతమవుతాయని చెప్పారు. ఈ నిధులు మార్చి 31 లోగా మురిగిపోతాయి గనుక వాటి వినియోగం మీద దృష్టిపెట్టాలని చెప్పారు. త్వరలోనే తదుపరి విడత నిధులు కూడా ఆరోగ్య మంత్రిత్వశాఖ నుంచి విడుదల అవుతాయని చెప్పారు. ఎన్నికలకు వెళుతున్న రాష్ట్రాలకు నిధులు అందించే విషయంలో ఎలాంటి అభ్యంతరాలూ చెప్పకుండా ఎన్నికల కమిషన్ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నట్టు రాష్ట్రాలకు చెప్పారు.

అదనంగా, రాష్ట్రాలు ఈసీఆర్పీ–2 కింద కొన్ని అంశాలలో తమ దగ్గర ఉన్న పొదుపులను కూడా వాడుకోవచ్చునని, ఏఓటే రాష్ట్రాల ఆరోగ్య సంస్థల ముందస్తు అనుమతి పొందాలని కోరారు. ఈ విషయంలో మళ్ళఎరే మళ్ళీ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాల కింద ప్రతిపాదనలు, అవగాహనా ఒప్పం దాలు పంపితే నిధులు అందుతాయని చెప్పారు. రాష్ట్రాలు ఎప్పటికప్పుడు ఈ నిధుల వినియోగాన్ని సమీక్షించాలన్నారు.

ఎండీ శ్రీ వికాస్ శీల్, జాయింట్ సెక్రెటరీ శ్రీ విశాల్ చౌహాన్, జాయింట్ సెక్రెటరీ శ్రీ లవ్ అగర్వాల్ పలువురు సీనియర్ అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ అధికారుల, వివిధ రాష్ట్రాల ఆరోగ్య శాఖ అధికారులు హాజరయ్యారు.

సూరత్ మరియు వాపి మధ్య జరుగుతున్న ముంబై అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ కారిడార్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:రైల్వేలు మరియు జౌళి శాఖ సహాయ మంత్రి శ్రీమతి దర్శన జర్దోష్ సూరత్ మరియు వాపి మధ్య ఉన్న ప్రాజెక్ట్ సైట్ వద్ద ముంబై–అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్వే పనులను ఈరోజు పరిశీలించారు.

గౌరవ మంత్రి గారు నవ్‌సారి జిల్లా పద్గా గ్రామం వద్ద సిహెచ్ 243 దగ్గర ఉన్న కాస్టింగ్ యార్డ్‌తో పర్యటనను ప్రారంభించారు. ఇందులో భాగంగా సీహెచ్ పి42 మరియు పి23 వద్ద పైల్ క్యాప్ కాస్టింగ్‌తో సహా కాస్టింగ్‌ల కోసం ప్లాన్ చేయబడిన గిర్డర్ కాస్టింగ్ సన్నాహక పనులను పరిశీలించారు.తదుపరి స్టాప్ కాస్టింగ్ యార్డ్ సిహెచ్.238 (విలేజ్ నాసిల్‌పోర్, జిల్లా నవ్‌సారి) అక్కడ ఆమె 1100 టి కెపాసిటీ గల స్ట్రాడిల్ క్యారియర్ మరియు బ్రిడ్జ్ గ్యాంట్రీల వంటి భారీ పరికరాలను చూశారు.

గౌరవనీయ మంత్రి సందర్శించిన మరొక కాస్టింగ్ యార్డు సిహెచ్ 232 (కచ్చోల్ గ్రామం, నవ్‌సారి జిల్లా) పూర్తి స్పాన్ గిర్డర్‌ను కాస్టింగ్ చేయడం, రెడీమేడ్ స్టీల్ ప్లాంట్ (ఆర్ఎంఎస్) ప్లాంట్ ఆపరేషన్, స్టీల్ మరియు రింగ్/స్టిరప్ మేకింగ్ ప్లాంట్‌ను ఆటోమేటిక్ కటింగ్ మరియు పత్రి జిల్లా వల్సాద్ గ్రామంలో సిహెచ్ 197 నుండి 195 వరకూ ఉన్న వయాడక్ట్ పైర్‌లను తనిఖీ చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో రూ.21,559 కోట్ల పెట్టుబడితో 51 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈ రోజు ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో రూ.21,559 కోట్ల పెట్టుబడితో మొత్తం 1380 కిలోమీటర్ల పొడవు గల 51 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా శ్రీ గడ్కరీ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ లో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. తీర ప్రాంతంలో మెరుగైన రహదారి అనుసంధానం పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తుందని, పట్టణ , గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని , ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సౌభాగ్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

సేతు భారతం కింద ఆర్ వో బిల నిర్మాణం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోయి ప్రయాణికుల భద్రత కు భరోసా కలుగుతోందని కేంద్ర మంత్రి చెప్పారు. సమయం ,ఇంధనం ఆదా కావడంతో పాటు, కాలుష్యాన్ని కూడా తగ్గిస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర సామాజిక–ఆర్థికాభివృద్ధికి జాతీయ రహదారులు ధమనుల ని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, కాకినాడ ఓడరేవులకు నాలుగు లైన్ల రహదారి లాజిస్టిక్స్ ను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని శ్రీ గడ్కరీ తెలిపారు. బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణం విజయవాడ నగరాన్ని రద్దీ నుంచి విముక్తి చేయడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు.

మహారాష్ట్రలో బర్డ్ ఫ్లూ కలకలం.. 25 వేల కోళ్లను చంపాలని ఆదేశం

ముంబయి, ఫిబ్రవరి 18:మహారాష్ట్రలోని థానేలో జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. జిల్లాలోని వెహ్లోలిలో ఉన్న ఓ కోళ్లఫారంలో సుమారు 100 కోళ్లు ఆకస్మికంగా మృతి చెందాయి. బర్డ్ ఫ్లూ సోకి కోళ్లు మృతి చెందాయన్న అనుమానంతో కోళ్ల నమూనాలను పుణెలోని ల్యాబ్‌కు పంపించారు. బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం చేశారు. వెంటనే ఆ ఫారంలోని కోళ్లను చంపివేయాలని కలెక్టర్ ఆదేశించారు. వెహ్లోలీ ప్రాంతానికి కొన్ని కిలోమీటర్ల పరిధిలో ఉన్న సుమారు 25 వేల కోళ్లను చంపేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వ్యాధిని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో హెచ్5ఎన్1 ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా కారణంగా పక్షులు చనిపోయాని థానే జడ్పీ సీఈఓ డా. బహుసాహెబ్ దంగ్లే వెల్లడించారు. బర్డ్ ఫ్లూ కేసులను గుర్తించినట్లు కేంద్ర పశు సంవర్ధక శాఖకు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఫిబ్రవరి 28న 'స్టాలిన్' ఆత్మకథను రిలీజ్ చేయనున్న కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ

చెన్నై. ఫిబ్రవరి 18:కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ ఈ నెల 28న తమిళనాడు సీఎం స్టాలిన్ ఆటో బయోగ్రఫీ ఉంగలిన్ ఒరువన్ మొదటిభాగాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేరళ సీఎం పినరయి విజయన్, జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, బీహార్ శాసనసభలో ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ కూడా హాజరుకానున్నారట. ఎస్.దురైమురుగన్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. తమిళ నటుడు సత్యరాజ్ ఈ పుస్తకాన్ని పరిచయం చేయనున్నారు. ఇక స్టాలిన్ తన పుస్తకంలో.. తన బాల్యం, పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే రాజకీయ ప్రవేశం ఎలా చేశారనేది తెలియజేయనున్నారట..

అలాగే.. పెరియార్, అన్నాదురై, తండ్రి కలైంజర్ కరుణానిధి, సి.ఎన్ వంటి గొప్ప నాయకుల నుంచి రాజకీయ పాఠాలు నేర్చుకున్నట్లు ఆ పుస్తకంలో చెప్పారు. ఈ పుస్తకంలో తమిళనాడు ముఖ్యమంత్రి పెరియార్, అన్నాదురై, కరుణానిధి సహా ద్రవిడ ఉద్యమ వ్యవస్థాపక నాయకులు చేపట్టిన పోరాటాలను కూడా ప్రస్తావించ

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం

అమరావతి, ఫిబ్రవరి 18:ముఖ్యమంత్రి నివాసంలో సీఎం వైయస్.జగన్‌ను దేవాదాయశాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న కలిసారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంబా మల్లిఖార్జునస్వామి వార్ల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా సీఎం జగన్‌ను ఆహ్వానించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి జగన్‌కు వేద ఆశీర్వచనం ఇచ్చి, స్వామి వారి ప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 577.50 అడుగులు

నల్లగొండ, ఫిబ్రవరి 18:: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం గురువారం సాయంత్రానికి 577.50అడుగులుగా నమోదైంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 577.50 అడుగులు(275.8050టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వకు 9610 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వకు 7,937 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 4,005 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం రివర్స్ పంపింగ్ ద్వారా 4,572 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆవిరి రూపంలో 464 క్యూసెక్కుల నీరు పోతోంది. సాగర్ నుంచి మొత్తం 23,816 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి 10,476 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885అడుగులు కాగా, ప్రస్తుతం 805.90 అడుగులుగా ఉంది. ఎగువ నుంచి శ్రీశైలానికి ఎటువంటి నీటి రాక లేదు.

ఈనెల 27న ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ ఇండియా రేస్ ఫర్7 ఏడవ ఎడిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 18:ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ ఇండియా రేస్ ఫర్ 7 ఏడవ ఎడిషన్‌ను ఈనెల 27న ఆదివారం భారతదేశంలోని అరుదైన వ్యాధి కమ్యూనిటీకి అవగాహన కల్పించడానికి 7 కి.మీ ఈవెంట్ ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం గురించి ఓఆర్డీఐ సహ వ్యవస్థాపకుడు అండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ శిరోల్ మాట్లాడుతూ? వ్యక్తిగతంగా అరుదైన వ్యాధితో బాధపడుతున్న రోగుల్లో చిన్న సమూహాలు ఉండవచ్చు, కానీ భారతదేశంలో 70 మిలియన్ల మంది రోగులు విస్మరించాల్సిన సంఖ్య కాదన్నారు. గత ఏడు సంవత్సరాలుగా, అరుదైన వ్యాధిగ్రస్తుల కోసం అవగాహన పెంచడంలో, న్యాయవాదాన్ని సృష్టించడంలో రేస్‌ఫర్7 సానుకూల ప్రభావాన్ని తాము చూశామన్నారు.

7 ప్రధాన స్పాన్సర్లు, ఐక్యూవీఐఏ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ సాయిరసుఫ్జ్ అమిత్ మూకిమ్ మాట్లాడుతూ? గత ఏడు సంవత్సరాలుగా రేస్‌ఫర్ 7 స్పాన్సర్‌లుగా, ఈవెంట్ ఎలా చేరువలో, ప్రభావంగా ఎలా పెరిగిందో చూడటం చాలా అద్భుతంగా ఉందన్నారు. ఈవెంట్‌లో పాల్గొనడం ద్వారా తాను, తన ఉద్యోగులు సంభాషించామన్నారు. అరుదైన వ్యాధి రోగులు ఎదుర్కొంటున్న సవాళ్ల కథలను విన్నామన్నారు. ఐక్యూవీఐఏ లో అరుదైన వ్యాధి అనేది తమకు దృష్టి సారించే ముఖ్యమైన ప్రాంతం, రోగుల అవసరాలను తీర్చడానికి, వారికి మంచి భవిష్యత్తును అందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ ఏడాది కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు.

టీఆర్ఎస్‌లోకి వలసల జోష్.. ఎమ్మెల్యే రమేశ్‌బాబు సమక్షంలో భారీగా చేరికలు

కరీంనగర్ ఫిబ్రవరి 18: (నేటినిజం ప్రతినిధి): టీఆర్ఎస్‌లో చేరికలో జోష్ కొనసాగుతున్నది. వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు సమక్షంలో వేములవాడలో శుక్రవారం వట్టెంల గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు గులాబీ గూటికి చేరారు.

వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మెచ్చే ఇతర పార్టీల నేతలు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, రూరల్ జడ్పీటీసీ ఏశ వాణి, మండల పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి ఉన్నారు.

"మిషన్ జీవన్ రక్షా" పేరిట 42మందికి ప్రాణరక్షణ!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: రైలు ప్రయాణం భద్రంగా, సురక్షితంగా, సౌకర్యవంతంగా సాగేందుకు రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్.) సిబ్బంది 24 గంటలూ పనిచేస్తూ ఉంది. రైల్వేల ఆస్తులను, రైలు ప్రయాణికుల ప్రాంతం, ప్రయాణికుల రక్షణకోసం తమకు అప్పగించిన బాధ్యతను వారు నిర్విరామంగా నిర్వర్తిస్తూ వస్తున్నారు. వినియోగదార్లకు సురక్షితమైన సరకు రవాణా సేవలందించేందుకు కూడా ఆర్.పి.ఎఫ్. సిబ్బంది సేవలు ఉపయోగపడుతున్నాయి. దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విస్తరించిన రైల్వేల ఆస్తుల పరిరక్షణా బాధ్యతల నిర్వహణలో ఆర్.పి.ఎఫ్. ఎంతో సమర్థవంతంగా, ప్రతిభావంతంగా పనిచేస్తోంది. ప్రయాణికుల అవసరాలకు సహాయపడేందుకు, మహిళలకు, చిన్న పిల్లలకు తగిన రక్షణ అందించేందుకు కూడా కృషి చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా, పటిష్టంగా అమలు చేయడానికి నిర్దేశిత విధులకు అతీతంగా కూడా పనిచేస్తూ వస్తున్నారు. ఈ ఏడాది జనవరి నెల నుంచి ఆర్.పి.ఎఫ్. కార్యక్రమాల, విధుల నిర్వహణకు నిర్ణయించారు.

వివిధ రైల్వే స్టేషన్లలో, రైళ్ల చక్రాలకింద పడి ప్రాణాలు కోల్పోయే వారి రక్షణకోసం ఆర్.పి.ఎఫ్. సిబ్బంది విధులకు అతీతంగా పనితీరును ప్రదర్శిస్తున్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రేయింబవళ్లూ పనిచేస్తున్నారు. "మిషన్ జీవన్ రక్షా" కార్యక్రమం పేరిట ఈ పనులను చేపడుతూ వస్తున్నారు. ఈ కార్యక్రమం కింద 2022వ సంవత్సరం జనవరి నెలలో ఆర్.పి.ఎఫ్, సిబ్బంది 42మంది ప్రాణాలను రక్షించారు. వారిలో 20 మంది పురుషులు కాగా, 22మంది మహిళలు.

అనేక కారణాలవల్ల కుటుంబం నుంచి విడిపోయి, తప్పించుకు పోతున్న చిన్నారులకు తగిన రక్షణ కల్పించి, వారిని తిరిగి కుటుంబ సభ్యులతో కలపడంలో ఆర్.పి.ఎఫ్. ఎంతో గొప్ప సేవను అందిస్తోంది. వారిని సకాలంలో రక్షించని పక్షంలో దోపిడీకి, అక్రమ రవాణాకు గురయ్యే ఆస్కారం ఉంది. వారిని రక్షించేందుకు "ఆపరేషన్ నన్హే ఫరిస్తే" పేరిట అఖిలభారత స్థాయి కార్యక్రమాన్ని రైల్వే శాఖ ప్రారంభించింది. 2022 జనవరి నెలలో ఈ కార్యక్రమం కింద 1,045 మంది చిన్నారులకు (701మంది బాలురు, 344మంది బాలికలు) ఆర్.పి.ఎఫ్. సిబ్బంది రక్షణ కల్పించారు. వారికోసం పలు ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలతో (ఎన్.జి.ఒ.లతో) కలసి తదుపరి కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ప్రస్తుతం భారతీయ రైల్వే శాఖ పరిధిలోని 132 రైల్వేస్టేషన్లలో చిన్నారుల సహాయక కేంద్రాలు పనిచేస్తున్నాయి.

మహిళా ప్రయాణికులకు మరింత మెరుగైన రక్షణ కల్పించే లక్ష్యంతో "మహిళా సురక్ష" పేరిట పలు కార్యక్రమాలను ఆర్.పి.ఎఫ్. నిర్వర్తిస్తోంది. మహిళా ప్రయాణికుల రక్షణ కోసం ప్రత్యేకించి ఒంటరిగా ప్రయాణించే మహిళలకు నేరాలబారినుంచి రక్షణ కల్పించడమే లక్ష్యంగా ?మేరీ సహేళీ- పేరిట రక్షణ బృందాలను 2022 జనవరి నెలలో వివిధ రైల్వే స్టేషన్లకు ఆర్.పి.ఎఫ్. తరలించింది. దేశవ్యాప్తంగా నడుస్తున్న 13,000 రైళ్లకు ఈ బృందాలను పర్తింపజేశారు. అత్యాచారం, మహిళలను, బాలికలను వేధించడం తదితర ఆరోపణలపై ఐదుగురు వ్యక్తులను, మహిళల బోగీల్లో ప్రయణిస్తూ పట్టుబడిన మరో 2,185మందిని ఆర్.పి.ఎఫ్. సిబ్బంది అరెస్టు చేశారు.

ఆర్.పి.ఎఫ్.లో దాదాపు 9శాతం మేరకు మహిళా సిబ్బంది ఉన్నారు. రైలు ప్రయాణం చేస్తూ ప్రసవ వేదనకు గురైన గర్భిణులైన మహిళలకు తగిన సహాయం అందించి, వారికి సుఖ ప్రసవం, శిశుజననం సమర్థవంతంగా సేవలందించారు. ?ఆపరేషన్ మాతృశక్తి- పేరిట వారు ఈ సహాయం అందించారు. 2022 జనవరి నెలలో గర్భిణులైన ఏడుగురు మహిళా ప్రయాణికులకు ఈ సేవలను మహిళా ఆర్.పి.ఎఫ్. సిబ్బంది అందించారు.

భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ ప్రకారం పోలీసులతో రక్షణ కల్పించడం రాష్ట్రాల పరిధిలోని అంశం అయినప్పటికీ, ప్రయాణికుల పట్ల జరిగే నేరాలను అరికట్టడంలో రాష్ట్రాల పోలీసులకు ఆర్.పి.ఎఫ్. సిబ్బంది తగిన సహకారం అందించారు. ?ఆపరేషన్ యాత్రీ సురక్ష- పథకం కింద ఈ విధులను నిర్వర్తించారు. 2022 జనవరి నెలలో ప్రయాణికులపై నేరాలకు సంబంధించిన 254 కేసుల్లో 300మందికి పైగా ఆర్.పి.ఎఫ్. అరెస్ట్ చేసింది. వారిని సంబంధిత స్థానిక పోలీసులకు అప్పగించింది. ?ఆపరేషన్ యాత్రీ సురక్ష- కార్యక్రమం కింద ప్రయాణికుల భద్రతాపరమైన అంశాలు, ఇతర సమస్యల పరిష్కారం కోసం ఆర్.పి.ఎఫ్.ను సంప్రదించవలసిన వారు 139 హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేయవచ్చు. అలాగే ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్.స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలపై కూడా ఆర్.పి.ఎఫ్. సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. భద్రతకు సంబంధించి హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబరుపై, సామాజిక మాధ్యమాలపై 2022 జనవరి నెలలో అందిన 11,230 ఫోన్ కాల్స్.ను, ఫిర్యాదులను ఆర్.పి.ఎఫ్. సిబ్బంది సంపూర్ణంగా పరిష్కరించింది.

రైళ్లద్వారా మనుషుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత భాగస్వామ్య వర్గాల సమన్వయంతో ఆర్.పి.ఎఫ్. 24 గంటలూ తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ వస్తోంది. ?ఆహత్- అన్నకార్యక్రమం పేరిట ఆర్.పి.ఎఫ్. ఈ విధులను నిర్వర్తిస్తోంది. 2022 జనవరి నెలలో ఈ కార్యక్రమం కింద 22మంది మైనర్లతో సహా 35మంది బాధితులను అక్రమ రవాణాదార్లనుంచి ఆర్.పి.ఎఫ్. కాపాడింది. 8మంది అక్రమ రవాణాదార్లను అరెస్ట్ చేసి, స్థానిక పోలీసులకు అప్పగించింది.

ప్రయాణం హడావుడితో రైలెక్కే తొందరలోనో, రైల్వే స్టేషన్ నుంచి తిరిగి వచ్చే ధ్యాసలోనో,.. ప్రయాణికులు వదిలేసి పోయిన సామాన్లకు తగిన రక్షణ కల్పించి, వాటిని తిరిగి సొంతదారులకే అప్పగించడంలో ఆర్.పి.ఎఫ్. ఎంతో కృషి చేస్తోంది. ?ఆపరేషన్ అమానత్- కోడ్ నేమ్ పేరిట ఈ విధులను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం పేరట 2022 జనవరి నెలలో ప్రయాణికులకు చెందిన రూ. 2.8లక్షలకుపైగా విలువైన 1,552 సామాన్లను వాటి సొంతదార్లకు అప్పగించారు.

మత్తు మందులు, మాదక ద్రవ్యాలు యువత ఆరోగ్యానికి హానికరమే కాక, దేశ ఆర్థిక వ్యవస్థను, సంక్షేమాన్ని కూడా దెబ్బతీస్తాయి. ఈ నేపథ్యంలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధక చట్టం (2019) మేరకు దఖలు పడిన అధికారాలతో ఆర్.పి.ఎఫ్. పలు చర్యలు తీసుకుంది. -ఆపరేషన్ నార్కోస్- కార్యక్రమం పేరిట ఈ చర్యలు తీసుకున్నారు. 2022 జనవరి నెలలో రైళ్ల ద్వారా అక్రమంగా రవాణా అవుతున్న సుమారు రూ. 4.57కోట్ల మేర విలువైన మాదక ద్రవ్యాలను, మత్తు పదార్థాలను ఆర్.పి.ఎఫ్. సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాలను అక్రమ రవాణా చేస్తున్న ఆరోపణలపై 87 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

పన్ను ఎగవేతదార్లు, చట్టాన్ని ఉల్లంఘించే వారు, అక్రమ రవాణాదార్లు తమ అక్రమాలకు రైళ్లను ఎక్కువగా వాడుకుంటున్నారు. వారి పన్నాగాలను అరికట్టేందుకు ఆపరేషన్ సతర్క్- పేరిట ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్.పి.ఎఫ్. ప్రారంభించింది. పొగాకు ఉత్పత్తులను, లెక్కల్లోకి రాని నగదును, అక్రమ మద్యాన్ని, స్మగుల్డ్ విదేశీ సరకులను, ఇతర విలువైన వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అక్రమంగా రవాణా అవుతున్న రూ. 19లక్షల విలువైన పొగాకు ఉత్పత్తులను, రూ. 19కోట్ల విలువైన అక్రమ మద్యాన్ని, 4.90కోట్ల విలువైన బంగారాన్ని, రూ. 11లక్షల విలువైన వెండిని, రూ. 2.18 లక్షల విలువైన ఇతర స్మగుల్డ్ విదేశీ వస్తువులను, లెక్కల్లోకి రాని 2.50కోట్ల నగదును ఆర్.పి.ఎఫ్. స్వాధీనం చేసుకుంది. ఇందుకు సంబంధించి 119మందిని అరెస్ట్ చేసింది. స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా సరకులను, నిందితులను సంబంధిత పోలీసులకు, సిబ్బందికి అప్పగించారు.

వన్యప్రాణులను, వన్యప్రాణుల అవయవాలను, అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం చట్టప్రకారం నేరం. ప్రకృతిలోని సహజ వనరులపట్ల ఇది అన్యాయం. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. రైళ్ల ద్వారా జరిగే వన్యజీవుల అక్రమ రవాణాతో ప్రమేయం ఉన్నవారిపై ?ఆపరేషన్ విలేప్- పేరిట ఆర్.పి.ఎఫ్. కఠిన చర్యలు తీసుకుంది. 2022 జనవరి నెలకు సంబంధించి 11 కేసుల్లో ఇద్దరిని అరెస్ట్ చేసింది. వారినుంచి స్వాధీనం చేసుకున్న అరుదైన జాతికి చెందిన తాబేళ్లను, వన్యప్రాంతపు పక్షులను, అంతరిస్తున్న జాతికి చెందిన రాబందులను అటవీ శాఖకు అప్పగించారు.

వివిధ రాష్ట్రాల పోలీసు సిబ్బంది, సంబంధిత చట్ట నిర్వహణా సిబ్బందికి పరిధిలో జరిగే నేరాలను పసిగట్టడంలో ఆర్.పి.ఎఫ్. కాపలాదారులా పనిచేస్తూ వస్తోంది. ?రైల్ ప్రహరీ- పేరిట ఆర్.పి.ఎఫ్. ఈ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. 2022 జనవరి నెలలో ఇలాంటి 7 కేసుల్లో ఆయా రాష్ట్రాల స్థానిక పోలీసులకు సహాయ పడింది. హత్య, మానభంగం, దోపిడీ, దారిదోపిడీ, కిడ్నాప్ వంటి తీవ్రమైన నేరాలకు సంబంధించి స్థానిక పోలీసులకు ఆర్.పి.ఎఫ్. ఈ సేవలను అందించింది.

తీవ్ర నిరాశా నిస్పృహలతో కుంగిపోతున్న 80మంది పురుషులకు, 153మంది మహిళలకు ?ఆపరేషన్ డిగ్నిటీ- కార్యక్రమం కింద ఆర్.పి.ఎఫ్. తక్షణ రక్షణను కల్పించింది. అలాంటి వారిని వారి సొంత కుటుంబ సభ్యులకు లేదా ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలకు అప్పగించారు. రైళ్లలో ప్రయాణిస్తున్న 1,000 మందికి పైగా వయోవృద్ధులకు, అస్వస్థులకు, దివ్యాంగులకు ఆర్.పి.ఎఫ్. సిబ్బంది సేవలందించింది. ?ఆపరేషన్ సేవా- కార్యక్రమం కింద ఆర్.పి.ఎఫ్. ఈ సేవలు అందించింది. అవసరమైన మందులు, పసిపిల్లలకు ఆహారం, వికలాంగులకు చక్రాల కుర్చీలు, స్ట్రెచర్లు, వైద్యసహాయం అందించింది. రైలు ప్రయాణకుల, రైల్వే ఆస్తుల రక్షణలో -యూనిఫామ్ దుస్తుల్లో ఉన్న పౌరులు-గా ఆర్.పి.ఎఫ్. సిబ్బంది ఎప్పటిలా తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూనే ఉంటుంది. దేశ సేవలో, పౌరులకు అవసరమైన సేవలందించడంలో ఆర్.పి.ఎఫ్. ఎంతో సమర్థంగా తన విధులను కొనసాగిస్తూ వస్తోంది.

ఇప్పటికిప్పుడు భారతీయులను తరలించే ఉద్దేశం లేదు : భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:ఉక్రెయిన్‌లోని భారతీయులను స్వదేశానికి చేర్చే విషయంపై కేంద్ర విదేశాంగ శాఖ గురువారం కీలక ప్రకటన చేసింది. ఉక్రెయిన్‌లో ఉన్న భారతీయులను ఇప్పటికిప్పుడు, హడావుడిగా భారత దేశానికి తీసుకొచ్చే ఆలోచనలేవీ లేవని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ పేర్కొన్నారు. అయితే ఉక్రెయిన్‌లో జరుగుతున్న వ్యవహారాలను మాత్రం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే వున్నామని, భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.

'ఉక్రెయిన్‌లో ఉండే భారతీయులను ఇప్పటికిప్పుడు భారత్‌కు తరలించే ఆలోచనలు లేవు. దీంతో ప్రత్యేక విమానాలకు ఎలాగూ ఆస్కారముండదు. కరోనా కారణంగా విదేశాలకు అంతర్జాతీయ విమానాలు నడిపే విషయంలో కొన్ని ఒప్పందాలు జరిగాయి. వీటి ప్రకారం కొన్ని ఆంక్షలు, పరిమితులు అమలులో ఉన్నాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా? విమానాల సంఖ్య, ప్రయాణికుల సంఖ్యపై ఉన్న ఆంక్షలను ఎత్తేశాం. వీరిని తీసుకురావడానికి ఇండియా- ఉక్రెయిన్ మధ్య ఛార్టెడ్ ఫ్లైట్లను ప్రోత్సహిస్తున్నాం' అని అరిందం బాగ్చి వెల్లడించారు.

రష్యా- ఉక్రెయిన్ మధ్య తలెత్తిన పరిస్థితులపై భారత్ మరో సారి స్పందించింది. ఇరు దేశాల్లో పరిస్థితులు మామూలు స్థితికి చేరుకోవడానికి జరుగుతున్న ప్రయత్నాలను తాము స్వాగతిస్తున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ పేర్కొన్నారు. చర్చల ద్వారా, దౌత్యం ద్వారా సమస్య పరిష్కారం కావాలన్నదే తమ అభిమతమని అరిందం బాగ్చీ స్పష్టం చేశారు.

జాతీయ స్థాయిలో ఇక్కడి పీహెచ్‌డీ కోర్సుకు డిమాండ్ : హరీశ్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 18:ఇక్కడి పీహెచ్‌డీ కోర్సుకు జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. బేగంపేటలోని 'సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్' సెస్‌లో విద్యార్థులు వసతి గృహానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక, సామాజిక స్థితిగతుల మీద అధ్యయనాలు చేస్తూ సెస్ ఎప్పటికపుడు విలువైన సూచనలు చేస్తున్నదని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు చేరుతున్నారని తెలిపారు. వీరి అవసరాల నిమిత్తం రు.5 కోట్లతో బాలికల వసతి గృహం ఏర్పాటు చేసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. సమగ్రమైన ఆర్థిక, సామాజిక అధ్యయనం ఉన్నప్పుడే ఏ రాష్ట్రం అయినా, దేశం అయినా పురోగతి చెందుతుందన్నారు. ఆ ఫలితాల ఆధారంగా మంచి పరిపాలన అందించడం సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, సెస్ ఫౌండర్ మెంబర్లు మహేందర్ రెడ్డి, జీఆర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ములాయం తమ్ముడిని చూసి దు:ఖమొచ్చింది: యోగి ఆదిత్యనాథ్

లఖ్‌నవూ, ఫిబ్రవరి 18: ములాయం సింగ్ యాదవ్ సోదరుడు శివపాల్ సింగ్ యాదవ్‌ను చూస్తే దు:ఖమొచ్చిందంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. ఒక బస్సుల్లో అఖిలేష్ ఒకవైపు ములాయం సింగ్ యాదవ్ మరొకవైపు కూర్చున్నారు. శివపాల్‌కు కూర్చోవడానికి సీట్ లేకపోవడంతో అన్నయ్య ములాయం కూర్చున్న కుర్చీ పక్కన చేతులు పెట్టుకునే పట్టిపై కూర్చున్నారు.

ఈ ఫొటో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అఖిలేష్ తీరు బాగోలేదంటూ ఓవైపు నెటిజెన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే సంఘటనను ప్రస్తావిస్తూ యోగి స్పందించారు.

ఇవి కూడా చదవండిఎఎజీణవ అజీజూబితినీనిలాలూపై వేధింపులకు కారణం చెప్పిన ప్రియాంకశుక్రవారం మైన్‌పురి జిల్లాలోని కర్హాల్‌లో యోగి ఆదిత్యనాథ్ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "ఈరోజు శివపాల్ యాదవ్ పరిస్థితి మరీ దయనీయంగా ఉంది.

ఆయనను చూసి నాకు దు:ఖమేసంది. ఆయన నేతాజీకి ఒకప్పుడు ప్రత్యేక సలహాదారుడు. కానీ నిన్న ఆయనకు కూర్చోవడానికి కూడా చోటు దొరకలేదు. ములాయం పక్కన ఆయన వేలాడుతూ నిలబడ్డారు" అని యోగి అన్నారు.

కర్హాల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అఖిలేష్ యాదవ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. పైగా కర్హాల్ ఉన్న మైన్‌పురి లోక్‌సభ నుంచి ములాయం సింగ్ యాదవ్ ఎన్నికయ్యారు. ఇక యూపీ ఎన్నికల మూడవ దశ పోలింగ్ 20వ తేదీన జరగనుంది. మొత్తం ఏడు విడతల పోలింగ్ అనంతరం మార్చి 10న ఫలితాలు వెలువడుతాయని ఎన్నికల సంఘం షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

కేసీఆర్ ప్రధాని కావాలి : మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 18:గత మూడురోజులుగా సమ్మక్క-సారక్క జాతర అంగరంగ వైభవంగా జరుగుతోంది. అయితే ఈరోజు ప్రముఖులు సమ్మక్క-సారలమ్మను దర్శించుకొని పలు కోర్కెలను కోరుకుంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్ మేడారంలో తల్లులను దర్శించుకున్నారు. అయితే రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి కూడా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారి దేశానికి ప్రధాన మంత్రి కావాలని వనదేవతలను సమ్మక్క-సారలమ్మ తల్లులను కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇప్పటి దాకా 10 ఏళ్ల నుంచి తాను కోరుకున్న కోరికలు సక్సెస్ అయ్యానని.. కేవలం ఇప్పుడు ఒకే కోరిక కోరానని సీఎం కేసీఆర్‌ను ప్రైమ్ మినిస్టర్ చేయాలని కోరకున్నానన్నారు. ఒక్క సారి ప్రైమ్ మినిస్టర్ ని చేస్తే.. భారత దేశం సస్యశ్యామలం అవుతుందన్నారు. అందరికి తాగు, సాగు నీరు వస్తాయి, ఆసరా ఫించన్లు వస్తాయని..కరెంట్ వస్తుంది.. గురుకుల పాఠశాలలు వస్తాయి, యువతకు ఉద్యోగాలు వస్తాయని.. మన తెలంగాణను ఎలా డెవలప్ మెంట్ చేశారో?భారత దేశాన్ని కూడా రెండేళ్లలో చేసి చూపిస్తారని.. తన మొక్కును వన దేవతలు తీరుస్తారని ఆయన విశ్వాసం వ్యక్త చేశారు.

2కోట్ల మంది టీనేజర్లకు రెండుడోసుల టీకా : కేంద్రమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: దేశంలో కరోనా వ్యాక్సినేషన్ వేగంగా సాగుతున్నది. గత నెలరోజుల్లో 15-18 సంవత్సరాల వయసున్న 2కోట్ల మంది టీనేజర్లకు రెండుడోసుల టీకాలు వేసినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. 15-18 సంవత్సరాల మధ్య వయసున్న వారికి టీకాలు వేసేందుకు జనవరి 1 నుంచి కొవిన్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం ఇచ్చిన విషయం తెలిసిందే. అలాగే థర్డ్‌వేవ్ నేపథ్యంలో ప్రికాషనరీ డోస్ సైతం వేసింది.

ఆరోగ్య కార్యకర్తలు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, 60 సంవత్సరాలు పైబడిన వారికి బూస్టర్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. టీనేజర్లు ఉత్సాహంగా కొవిడ్ టీకాలు తీసుకుంటున్నారని ఆరోగ్యమంత్రి తెలిపారు. ఇదిలా ఉండగా.. దేశంలో కొవిడ్ తగ్గుముఖం పడుతున్నది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 25,920 పాజిటివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ తెలిపింది. కొత్తగా 492 మంది మరణించగా.. 66,254 మంది బాధితులు కోలుకున్నారు. ఇప్పటివరకు 1,74,64,99,461 వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేసినట్లు మంత్రిత్వ శాఖ వివరించింది.

మహిళలకు అత్యంత ప్రమాదకరమైన రాష్ట్రం ఉత్తరప్రదేశ్: ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్

లక్నో, ఫిబ్రవరి 18:: రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రస్తుతం మహిళలకు అత్యంత ప్రమాదకరమైన రాష్ట్రంగా మారిందని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జాలౌన్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

రెండు రోజుల క్రితం ఓ బాలిక తప్పిపోయింది. ఈ రోజు ఆమె శవమై కనిపించింది. దీనికి ఎవరు బాధ్యతవహిస్తారు అని ప్రశ్నించారు. బాబా చీఫ్ మినిస్టర్ బాధ్యతవహిస్తాడా అని సీఎం యోగీ ఆదిత్యనాథ్‌ను ఉద్దేశించి అన్నారు. గణాంకాల ప్రకారం మహిళలకు రక్షణలేని రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచిందని వెల్లడించారు.

నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడిన 750 మంది రైతుల చావుకు బీజేపీ కారణమైంది. మరోసారి రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలో వస్తే అలాంటి చట్టాలను మరోసారి తీసుకొచ్చి మీ భూములను అమ్ముకుంటుందని విమర్శించారు. వ్యవసాయ చట్టాలను కేంద్రం ఉపసంహరించుకున్నప్పటికీ ఆ పార్టీని రైతులు నమ్మడం లేదరన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ఏడు విడుతల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు దశలు పూర్తయ్యాయి.

టి.ఆర్.ఎస్ పార్టీలో చేరికలు.!

పార్టీ కండువా కప్పి పార్టీలను స్వాగతించిన ఎమ్మెల్యే చెన్నమనేని

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ రూరల్ మండలం లోని వట్టెముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.ఆర్.ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి వారు టి.ఆర్.ఎస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. టి.ఆర్.ఎస్ పార్టీ నేత యామ తిరుపతి ఆధ్వర్యంలో టి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు వారికి పార్టీ కండువా కప్పి ,పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మనమందరం కలిసి పోరాటంలో ఉద్యమించామని ఇప్పుడు అభివృద్ధి చేయటంలో మనపై భాద్యత ఉన్నదని 7ఏండ్ల పాలనలో కరెంటు కష్టాలు, సాగునీరు మరియు త్రాగునీరు సమస్యలు పూర్తిగా పరిష్కరించుకున్నామని విద్య, వైద్యం, రవాణా, ఉపాధి, సాంకేతిక, పునరుత్పత్తి రంగాల్లో వేగంగా పురోగతి చెందుతున్నామని అన్నారు. రానున్న కాలంలో గ్రామంలోని అన్ని సమస్యలను పూర్తిగా పరిష్కరించుకొని కలిసికట్టుగా పేదరికాన్ని పారాదోలుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, ఏఎంసీ చైర్మన్ గడ్డం హనుమాండ్లు, రూరల్ జెడ్.పి.టి.సి యేష వాణి తదితరులు ఉన్నారు

సిరిసిల్ల కు తరలిన టిఆర్ఎస్ నాయకులు...

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18:(నేటినిజం ప్రతినిధి): టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి తోట ఆగయ్య ప్రమాణ స్వీకార మహోత్సవానికి వేములవాడ నుండి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు ఆధ్వర్యంలో వేములవాడ సంగీత నిలయం నుండి బైక్ ర్యాలీ ద్వారా కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్. ఎమ్మెల్యే రమేష్ బాబు సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉన్నందున వేములవాడ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ టిఆర్ఎస్ నాయకులు మారం కుమార్ నిమ్మశెట్టి విజయ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సర్వర్ బాబున్, నాయకులు పొలాస నరేందర్,నీలం శేఖర్ ,కొండ శేఖర్,జడల చిన్న శ్రీనివాస్ ,రాహిల్ ఇబ్రహీం,గౌస్ బాబా,100 కార్యకర్తలు పాల్గొన్నారు

రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల, కళాశాలలో కంటి పరీక్షలు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ శ్రీరాజరాజేశ్వర సంస్కృత పాఠశాల కళాశాలలో శుక్రవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది . సుమారు 100 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి తగు సలహాలు సూచనలు చేశారు . ఈ . కంటి పరీక్షలు 15 రోజుల వ్యవధిలో 3 సార్లు నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో సంస్కృత కళాశాల సుపరిండెంట్ నటరాజ్ కళాశాల ఇంచార్జీ డా . మల్లారెడ్డి , పాఠశాల ఇంచార్జీ రమాదేవి , డా . ప్రకాష్ , డా . తిరుపతి , భక్తార్ , వి . వి . రామకృష్ణ , రవి , శ్రీకాంత్ , నాగరాజు , జ్యోతి , శ్రీలత , తిరుపతి , రమేష్ శర్మ , ఫీల్డ్ అసిస్టెంట్లు మౌనిక , శిరీష , వార్డెన్ కూరగాయల రాములు పాల్గొన్నారు .

ఈ ఆర్ సి చైర్మన్ రంగారావుకు ఆలయ ఉద్యోగుల సంఘం ఘన సన్మానం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18:(నేటినిజం ప్రతినిధి):తెలంగాణ ఉద్యమం లో హై కోర్టు జె ఏ సి అధ్యక్షులు గా కీలక పాత్ర వహించిన తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హోదాలో మొదటి సారిగా రాజన్న దర్శనం నకు వచ్చిన తన్నీరు శ్రీ రంగా రావు కి ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ మరియు గౌరవ అధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు శాలువతో సత్కరించి అభినందించారు. వీరి వెంట ఆలయ ఏ ఈ ఓ బి శ్రీనివాస్ ఉన్నారు.

సిరిసిల్ల నీటి సంరక్షణ విధానాలు దేశానికే దిక్సూచి : మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18:(నేటినిజం ప్రతినిధి):దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 2,603 రైతు వేదికలను సీఎం కేసీఆర్ నాయకత్వంలో నిర్మించాం అని కేటీఆర్ తెలిపారు. ఈ రైతు వేదికల ద్వారా రైతులను సంఘటితం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి, రైతులకు మద్దతుగా ముందుకు వెళుతందన్నారు. ఈ రైతు వేదికల్లో స్థానిక రైతుబంధు సమితి అధ్యక్షులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పరస్పరం సంప్రదించుకుంటూ.. సరైన పంటలపై అధ్యయనం చేస్తారు. వ్యవసాయంలో జరుగుతున్న మార్పులు, ఏ రకమైన పంట వేస్తే లాభసాటి, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలపై చర్చిస్తారు. ఒక ఆలోచనతో కూడిన అర్థవంతమైన వ్యవసాయం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించాం. దేశంలో ఎక్కడా లేని కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను రైతులకు ఇస్తున్నాం. రాజన్న సిరిసిల్ల జిల్లాకు గోదావరి జలాలు తరలి రావడంతో ఒకట్రెండు కాదు.. 6 మీటర్లు భూగర్భ జలాలు మీదకు వచ్చాయి అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా 330 రైళ్లు రద్దు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:దేశవ్యాప్తంగా 330 రైళ్లను భారతీయ రైల్వే రద్దు చేసింది. రద్దయిన రైళ్ల వివరాలను ఎఖీఅఅ వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. అయితే రైళ్ల రద్దుకు సంబంధించిన స్పష్టమైన కారణాలను ప్రకటించలేదు. ఇందులో తెలంగాణ సహా ఢిల్లీ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పంజాబ్, అసోం, బీహార్‌లకు చెందిన రైలు సర్వీసులు ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్లే పరిధిలో గుంతకల్- డోన్, డోన్-కర్నూల్ మధ్య ఈ నెల 18 నుంచి 22 వరకు, కర్నూల్-గుంతకల్ స్టేషన్ల మధ్య ఈ నెల 18 నుంచి 23 వరకు పలు రైళ్ల రాకపోకలను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. నాన్ ఇంటర్‌లాకింగ్ పనులు చేస్తుండంతో రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు.

ఈనెల 27న ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ ఇండియా రేస్ ఫర్ ఏడవ ఎడి

హైదరాబాద్, ఫిబ్రవరి 18:ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ ఇండియా రేస్ ఫర్ 7 ఏడవ ఎడిషన్‌ను ఈనెల 27న ఆదివారం భారతదేశంలోని అరుదైన వ్యాధి కమ్యూనిటీకి అవగాహన కల్పించడానికి 7 కి.మీ ఈవెంట్ ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం గురించి ఓఆర్డీఐ సహ వ్యవస్థాపకుడు అండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ శిరోల్ మాట్లాడుతూ? వ్యక్తిగతంగా అరుదైన వ్యాధితో బాధపడుతున్న రోగుల్లో చిన్న సమూహాలు ఉండవచ్చు, కానీ భారతదేశంలో 70 మిలియన్ల మంది రోగులు విస్మరించాల్సిన సంఖ్య కాదన్నారు. గత ఏడు సంవత్సరాలుగా, అరుదైన వ్యాధిగ్రస్తుల కోసం అవగాహన పెంచడంలో, న్యాయవాదాన్ని సృష్టించడంలో రేస్‌ఫర్7 సానుకూల ప్రభావాన్ని తాము చూశామన్నారు.

7 ప్రధాన స్పాన్సర్లు, ఐక్యూవీఐఏ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ సాయిరసుఫ్ అమిత్ మూకిమ్ మాట్లాడుతూ.. గత ఏడు సంవత్సరాలుగా రేస్‌ఫర్ 7 స్పాన్సర్‌లుగా, ఈవెంట్ ఎలా చేరువలో, ప్రభావంగా ఎలా పెరిగిందో చూడటం చాలా అద్భుతంగా ఉందన్నారు. ఈవెంట్‌లో పాల్గొనడం ద్వారా తాను, తన ఉద్యోగులు సంభాషించామన్నారు.

అరుదైన వ్యాధి రోగులు ఎదుర్కొంటున్న సవాళ్ల కథలను విన్నామ న్నారు. ఐక్యూవీఐఏ లో అరుదైన వ్యాధి అనేది తమకు దృష్టి సారించే ముఖ్యమైన ప్రాంతం, రోగుల అవసరాలను తీర్చడానికి, వారికి మంచి భవిష్యత్తును అందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ ఏడాది కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు.

రెండు-మూడు రోజుల్లోనే ఉక్రెయిన్‌పై రష్యా దాడి : బైడెన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధ భయం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసే అవకాశం ఉందని అమెరికా ఇప్పటికే ప్రకటన చేసింది. ఈ నెల 16న దాడి చేస్తుందని అమెరికా ముందుగా చెప్పినప్పటికీ రష్యా ఆ చర్యకు పాల్పడలేదు. అయినప్పటికీ ఉక్రెయిన్ కి రష్యాతో ముప్పు తగ్గలేదని అమెరికా చెబుతోంది. రష్యా సైనికులను ఉపసంహరించలేదని, అంతేగాక అదనంగా మోహరించారని నాటో దేశాలు కూడా చెబుతున్నాయి. రెండు-మూడు రోజుల్లోనే ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తాజాగా చెప్పారు.

ఉక్రెయిన్ సరిహద్దులో సైనికులను ఉపసంహరిస్తున్నట్లు రష్యా ప్రకటించినప్పటికీ, రష్యా ఆ దిశగా ముందుకు వెళ్లడం లేదని బైడెన్ తెలిపారు. బయటి ప్రపంచాన్ని మభ్యపెట్టడానికే అటువంటి ప్రకటనలు చేస్తోందని చెప్పారు. ఉక్రెయిన్ సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించడానికి తమ విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌ను ఐక్యరాజ్యసమితి కార్యాలయానికి పంపుతున్నానని బైడెన్ చెప్పారు. ఉక్రెయిన్‌పై రష్యా ఒకవేళ దాడి చేస్తే దానికి వ్యతిరేకంగా భారత్ తమ సరసన నిలుస్తుందని అమెరికా ఆశిస్తోంది. ఇప్పటికే భారత్ చతుర్భుజ కూటమిలో ఉన్న విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన సమావేశంలో సభ్యదేశాలు భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌ల విదేశాంగ మంత్రులు పాలొన్నారు. ఇందులో రష్యా, ఉక్రెయిన్‌ల గురించి చర్చ వచ్చిందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి నెడ్ ప్రైస్ చెప్పారు.

మరోవైపు, గత 48 గంటల్లో అదనంగా 7,000 మంది రష్యన్ సైనికులు సరిహద్దుకు తరలి వచ్చారని నాటో దేశాలు చెప్పాయి. కాగా, తూర్పు ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్, లుహాన్స్క్ ప్రాంతాల్లో కాల్పుల కలకలం చెలరేగింది. అక్కడి రష్యా అనుకూల వేర్పాటువాదులు, ఉక్రెయిన్ దళాలు పరస్పరం కాల్పులు జరుపుకోవడంతో అలజడి రేగింది.

స్టీల్ ప్లాంట్‌లో గ్యాస్ లీక్, ముగ్గురు మృతి

కోల్‌కతా, ఫిబ్రవరి 18:: పశ్చిమబెంగాల్‌లోని దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్‌లో శుక్రవారం మధ్యాహ్నం దుర్ఘటన చోటుచేసుకుంది. గ్యాస్ లీక్ కావడంతో కనీసం ముగ్గురు మృతి చెందారు, పలువురు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారు. వీరి పరిస్థితి నెలకడగా ఉందని తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం, స్టీల్ ప్లాంట్‌లోని వాక్యమ్ ఆక్సిజన్ యూనిట్ లోపల చిక్కుకుని ముగ్గురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. వారిని బయటకు తీసుకువచ్చి ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ప్లాంట్‌లో సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

కాగా, 2017లోనూ దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్‌లో గ్యాస్ లీక్ అయి ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు దుర్మరణం పాలయ్యారు. మరో ఐదుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీనికి ముందు, 2010లో ప్లాంట్‌లోని మిథేన్ లీక్ కావడంతో 27 మంది అస్వస్థతకు గురయ్యారు. అయితే, గ్యాస్ లీక్ వార్తలను అప్పట్లో అధికారులు తోసిపుచ్చారు. ఫర్నేస్ నమీపంలో వాయువుల ఘాటు పెరగడంతో వర్కర్లు ఇబ్బంది పడినట్టు తెలిపారు.

జాతీయ దేవాలయంగా అయోధ్య రామాలయం : యోగి

లక్నో, ఫిబ్రవరి 18:: అయోధ్యలో రామాలయం 2023నాటికి పూర్తవుతుందని, ఇది భారత దేశ జాతీయ దేవాలయం అవుతుందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి, బీజేపీ నేత యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ పోటీ చేస్తున్న కర్హాల్ నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు.

సమాజ్‌వాదీ పార్టీకి కంచుకోటగా పేరు పొందిన మయిన్‌పురిలో కర్హాల్ నియోజకవర్గం ఉంది. మయిన్‌పురిలోని అన్ని (4) శాసన సభ నియోజకవర్గాల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కర్హాల్ నియోజకవర్గంలో సమాజ్‌వాదీ పార్టీ ఓడిపోతుందని, ఆ విషయాన్ని ఆ పార్టీ నేతలు ముందుగానే గ్రహించారని చెప్పారు. ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కేంద్ర మంత్రి, బీజేపీ అభ్యర్థి ఎస్‌పీ సింగ్ బాఘెల్‌పై దాడి చేయడం పిరికిపంద చర్య అని మండిపడ్డారు.

అయోధ్యలో దివ్యమైన రామాలయం నిర్మాణం 2023నాటికి పూర్తవుతుందని, ఇది భారత దేశ జాతీయ మందిరం అవుతుందని చెప్పారు. రాజకీయ నేతల దురహంకారాన్ని మార్చి 10 (ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు) తర్వాత అంతం చేస్తానన్నారు. నాలుగేళ్ళ నుంచి దాక్కుని, ఎన్నికల సమయంలో బయటకు వచ్చిన నేతల కోసం బుల్డోజర్లను వాడతామని చెప్పారు.

భారత్- ఉక్రెయిన్ మధ్య మూడు విమానాలు నడుపుతాం : ఎయిరిండియా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:రష్యా, ఉక్రెయిన్ మధ్య నెలకొన్న టెన్షన్ వాతావరణం నేపథ్యంలో ఎయిరిండియా కీలక ప్రకటన చేసింది. ఉక్రెయిన్‌లో ఉన్న భారతీయుల కోసం తాము మూడు వందే మాతరం మిషన్ ఫ్లైట్లను ఉక్రెయిన్‌కు పంపుతున్నట్లు ఎయిరిండియా యాజమాన్యం శుక్రవారం ప్రకటించింది. 22,24,26 తేదీల్లో తాము ఉక్రెయిన్‌కు ఫ్లైట్లను పంపుతున్నామని తెలిపింది. ఉక్రెయిన్‌లోని బోరిస్పిల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇవి ప్రారంభమవుతాయని తెలిపింది.

ఎయిరిండియా బుక్కింగ్ కార్యాలయాలు, వెబ్‌సైట్, కాల్ సెంటర్‌తో పాటు గుర్తింపు పొందిన ట్రావెల్ యాజమాన్యాల దగ్గర టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని ఎయిరిండియా యాజమాన్యం పేర్కొంది. రష్యా- ఉక్రెయిన్ మధ్య నెలకొన్న టెన్షన్ వాతావరణం నేపథ్యంలో అంతర్జాతీయ విమానాలు నడిపే విషయంలో కొన్ని ఒప్పందాలున్నాయి. ఈ టెన్షన్ వాతావరణంతో ఆంక్షలను ఎత్తేసింది భారత ప్రభుత్వం. దీంతో విమానాలను నడపడం మరింత సులభమైంది. ఇదే విషయంపై భారత విదేశాంగ శాఖ గురువారం స్పందించింది. ఉక్రెయి న్‌లో ఉండే భారతీయులను ఇప్పటికిప్పుడు భారత్‌కు తరలించే ఆలోచనలు లేవని, దీంతో ప్రత్యేక విమానాలకు ఎలాగూ ఆస్కారముండదని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ తెలిపారు. కరోనా కారణంగా విదేశాలకు అంతర్జాతీయ విమానాలు నడిపే విషయంలో కొన్ని ఒప్పందాలు జరిగాయని, వీటి ప్రకారం కొన్ని ఆంక్షలు, పరిమితులు అమలులో ఉన్నాయన్నారు.

మీకోసం

నేటినిజం లో..

'స్వీయ పరిచయవేదిక' త్వరలో...

వారం, వారం వర్ధమానులు, ప్రవర్ధమానులు తమ రచనల్ని అందించడానికి అనువైన పత్రికగా భాసిల్లుతున్న 'నేటినిజం" మరో కొత్త శీర్షికకు త్వరలో శ్రీకారం చుట్టబోతోంది. అనేక మంది కవులు, కవయిత్రులు తమ సాహితీ ప్రస్థానాన్ని 'నేటినిజం' స్వాగత తోరణం ద్వారానే ప్రారంభించిన వారున్నారు. ప్రసిద్ధులుగా తమ రచనల ద్వారా పాఠకుల హృదయాల్లో చోటు చేసుకున్న వారం సైతం చాలా మంది క్రమం తప్పకుండా పత్రికను ఆదరించి, ఆశీర్వదిస్తున్నారు.

కొత్తగా కలంపట్టే వారికి ప్రేరణనందించే విధంగా ప్రసిద్ధ కవులు, రచయితలు తమ రచనల ద్వారా 'నేటినిజం'లో ప్రేరణనందించడాన్ని చూస్తున్నాం. సాహిత్య సృజన చేస్తున్న కవులు, కవయిత్రులు, రచయితలు, రచయిత్రులను పరిచయం చేసేందుకు లోగడ 'నేటినిజం' ద్వారా విశేష కృషి జరిగిన విషయం మీకు తెలిసిందే.. ఇదే క్రమంలో కలం పట్టి సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్న సృజనకారులు తమకు తామే స్వీయ పరిచయం చేసుకునేందుకు.. 'నేటినిజం' ముందుకు రాబోతున్నది. 'స్వీయ పరిచయ వేదిక' అన్న శీర్షికతో ప్రతివారం సాహితీ కెరటాల ద్వారా అందించాలని సంకల్పిస్తున్నాం..

ఈ సందర్భంగా దిగువ సూచనలు గమనించి తమ పరిచయాన్ని తామే పంపించగలరని కోరుతున్నాం..

సూచనలు:

1) ఇదివరకే తమ రచనల ద్వారా సాహితీ లోకానికి కవులుగా, రచయితలుగా, పరిచయమున్నప్పటికీ.. మీ, మీ మాటల్లోనే మీ గురించి రాసిన పరిచయ వాక్యాలను ఇంకా సమగ్రంగా సాహితీ బంధువులకు తెలియజేసే ఉద్దేశంతో ప్రారంభించబడుతున్న శీర్షిక ఇది. కనుక వాస్తవ విషయాలనే ప్రస్తావిస్తారన్న విశ్వాసముంది. వాస్తవాలనే పంపాలన్న సంగతి చెప్పాల్సిన అవసరం లేదు.

2) పేరు, వృత్తి, చిరునామా.. ఇత్యాది విషయాలను మొదట పేరాలో మీకు మీరే పరిచయం చేసుకోవాలి.

3) రచనా వ్యాసంగంలోకి కవిగా, రచయితగా ప్రవేశించిన సం॥... తమ తొలి రచన.. ఇత్యాది వివరాలు సంక్షిప్తంగా రాయాలి.

4) సాహితీ లోకంలో సృజనకారులుగా అడుగులు వేయడానికి మీకు ప్రేరణనిచ్చింది ఎవరు? వారికి సంబంధించి మీకు ఏ రచన ప్రభావితం చేసింది? వివరాలు సంక్షిప్తంగా రాయాలి.

5) ఇప్పటి వరకు రాసిన కవితలసంఖ్య, వ్యాసాల సంఖ్య, కథలు.. ఇతరత్రా ప్రక్రియల్లో మీరు ప్రదర్శిస్తున్న ప్రతిభకు సంబంధించిన వివరాలు-సంక్షిప్తంగా..

6) మీరు వెలువరించిన గ్రంథాలు.. ప్రక్రియలు.. ఏయే సంవత్సరాల్లో.. తదితర వివరాలు.. పుస్తకాల పేర్ల జాబితాను పొందుపరచాలి.

7) మీరు పొందిన సాహిత్య పురస్కారాలు.. లిస్ట్ పొందు పరువచ్చు. పొందుపరిచే క్రమంలో.. ముఖ్యమైన వాటినే ప్రస్తావించాలి.

8) మీరు పొందిన బిరుదులు-వివరాలు-అందించిన సంస్థలు-వాటి వివరాలు

9) మీరు రచించిన కవితల్లో/ కథల్లో/ రచనల్లో మీకు బాగా నచ్చింది ఏమిటి? వివరాలు సంక్షిప్తంగా పొందుపరచవచ్చు.

10) మీరు పాల్గొన్న సభల్లో మీకు బాగా నచ్చిన సభ.. వివరాలు అందించండి.

11) ప్రసిద్ధ కవులు-రచయితలతో సభను పంచుకున్న సభలనూ వివరించవచ్చు.

12) మీ ద్వారా సాహితీకారులకు పురస్కారాలు అందిస్తే వివరాలు తెల్పండి.

13) మీరు ఏదైనా పత్రికకు కాలమిస్టుగా వ్యవహరిస్తే.. వివరాలు రాయాలి.

14) మీరు వెలువరించిన గ్రంథాలకు సంబంధించిన గ్రంథాల టైటిల్ పేజీలను మీకు ఇష్టమైన వాటిని **ఐదు**కు మించకుండా పంపాలి.

15) మీ సాహిత్య ప్రస్థానంలో మీరు పాల్గొన్న సభలకు సంబందించిన ఫోటోలు ఉంటాయి. వాటిలో కూడా అతి ముఖ్యమైన వాటిని ఎంపిక చేసుకుని **ఐదింటి**ని మాత్రమే పంపాలి.

16) మీ రచనలపై ఏ విశ్వ విద్యాలయంలోనైనా పాఠ్యాంశాలుగా నిర్ణయింపబడితే వాటి వివరాలు ఇవ్వండి.

17) మీ రచనలపై ఏ విశ్వవిద్యాలయంలోనైనా పరిశోధనలు జరుగుతున్నట్లయితే వివరాలు.. అందించండి..

18) సాహిత్య సంస్థల నిర్వహణలో మీకున్న భాగస్వామ్యం వివరాలు-

19) ఇప్పుడొస్తున్న కవిత్వం/ కథలు/ ఇతర సాహిత్యంపై మీ అభిప్రాయం.

20) మంచి కవిత్వానికి/ కథకు/ రచనకు ఉండాల్సిన లక్షణాలు.. ఎలా ఉండాలని కోరుకుంటున్నారు?

21) ఇప్పుడొస్తున్న అంతర్జాల కవిత్వ సమూహాలు.. కవిత్వ సృజన జరుగుతున్న తీరు తెన్నులపై మీ అభిప్రాయం.

22) ఆధునిక సమాజంలో ఏ విధమగు సాహిత్యం/ కవిత్వం/ కథలు రావాలని కోరుకుంటున్నారు?

23) మీ లేటెస్ట్ పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో పంపాలి.

24) కనీసం ఒక పుస్తకం ప్రచురణ అయిన వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

పై అంశాల్లో మీకు సంబంధించిన వివరాలు ఉంటేనే మీ పరిచయ వ్యాసంలో పొందుపరచాలి. సంబంధం లేని అంశాలను వదిలేయాలి.. 'ఏమీ లేవు' అని పేర్కొనవలసిన అవసరం లేదు.

వివాదాస్పదమైన విషయాలను రచనలను అసలే ప్రస్తావించకూడదన్న విషయం మీకు తెలియందికాదు.

స్వీయ పరిచయానికి సంబంధించి మీరు ఇంకేమైనా ప్రస్తావించ దలుచుకుంటే ప్రస్తావించవచ్చు.

మీ పరిచయం వ్యాసం మూడు అరతావులకు మించకూడదు.

బాగా ఆలోచించాకే విశేషాల వివరాలు పొందుపరచాలి. మళ్లీ మార్పులు-చేర్పులు చేయడానికి వీలుండదు.

'నేటినిజం'లో మీ పరిచయాన్ని ముద్రించే విషయంలో తుది నిర్ణయం సంపాదకులదే..

ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలకు.. ఫోన్ సంప్రదింపులకు అవకాశం లేదు.

వీలు వెంబడి క్రమంగా ఒక్కోవారం ఒక్కో సృజనకారుని పరిచయం ప్రచురించడం జరుగుతుంది. మీ వంతు వచ్చేవరకు వేచి ఉంటారన్న విశ్వాసముంది.

ఇంకా ఆలస్యం దేనికి?

పై సూచనలు పాటిస్తూ మీ పరిచయ వ్యాసం రాసి పంపండి..

E-mail : netinizam2020@gmail.com

- బైస దేవదాసు

సంపాదకులు: 'నేటినిజం' దినపత్రిక

ఎన్ఆర్‌టి-74, జవహర్‌నగర్, హైదరాబాద్-20. సెల్:9000065433

కళానిలయం శ్రీ త్యాగరాయ గానసభ
సాంస్కృతిక సంఘం సేవా సంస్థ (ప్రపంచ ఓకార్పులు పొందిన ఆడిటోరియం)
యువ విద్యార్థి నాయకుడు, తెలంగాణ అభిమాని
ఫణి భార్గవ్ యాదిలో...
నగదు పురస్కారం
డా॥ సి.హెచ్. బాబావలీరావు గారు (కళ) M.A. PhD.
శ్రీ మిద్దె సురేష్ గారు (కళ) M.A. PGDRD, PGDHR, Journalism
శ్రీ యం. అమరేందర్ గారు (విద్యార్థి) B.Pharmacy
ఆర్థిక సహాయం
Child Vikas Foundation
Prasanth Nagar, Uppal, Hyd.
ముఖ్యఅతిథి
శ్రీ డా॥ కె.వి. రమణ గారు IAS (Retd) తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు, అధ్యక్షులు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్
ప్రత్యేక ఆహ్వానితులు
శ్రీమతి జి. వసుంధర గారు కార్యదర్శి, తెలంగాణ సంగీత నాటక అకాడమి
శ్రీ పావని విజయ్ కుమార్ గారు కార్పొరేటర్, గాంధీనగర్
సభాధ్యక్షులు: డా॥ యం.కె. రాము గారు పూర్వ సంచాలకులు, జవహర్ బాలభవన్, రచయిత
విశిష్టఅతిథి: లయన్. కళా వి.యస్. జనార్ధన్ మూర్తి గారు అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ
గౌరవ అతిథులు
శ్రీ బైస దేవదాసు గారు సంపాదకులు, నేటినిజం దినపత్రిక
డా॥ రెంటాల జయదేవ గారు సీనియర్ జర్నలిస్ట్, రచయిత, సినీ విశ్లేషకులు
శ్రీమతి మాధవి శర్మ గురువు, మంథాస్ రాగలయ శిష్య బృందంచే సంగీత, నృత్య కార్యక్రమాలు
శ్రీమతి సుష్మ ఉదయ్‌మహంతి గురువు, కళాసృష్టి డ్యాన్స్ అకాడమి శిష్య బృందంచే నృత్య కార్యక్రమాలు
20-02-2022 సా॥ 5.30 గం॥లకు, వేదిక: కళాసుబ్బారావు కళావేదిక, చిక్కడపల్లి.
శ్రీమతి కళాశారద దీక్షితులు, ప్రధాన కార్యదర్శి త్యాగరాయ గానసభ
డి. దయాకర్ రాజు, కన్వీనర్ 8978500443
ఎ.సురేందర్, స్థానిక కార్యదర్శి 9550512032
శ్రీమతి ఎ. పుష్పలత అధ్యక్షులు

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com